RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 125 | శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై
# అసెంబ్లీలో చర్చ..



- ప్లాంట్ల ఏర్పాటుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- అధిక వ్యయం ప్రధాన సవాల్‌గా మారింది
- కేంద్రం నిబంధనలు సడలిస్తే మరింత పెట్టుబడులు
- పారిశ్రామిక వృద్ధితో భారీగా డిమాండ్
- ఆయా గ్రామాల్లో మైక్రో గ్రిడ్‌ల ఏర్పాటుకు కసరత్తు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణలో ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రిజర్వాయర్లపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా అధ్యయనం చేస్తున్నాయని చెప్పారు. నాగార్జునసాగర్, శ్రీశైలం సహా పలు రిజర్వాయర్లను పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక అంశాలపై చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా సభ్యులు సోలార్ పవర్‌పై ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి వివరణ ఇస్తూ కీలక విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు తమ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని తెలిపారు.



2లో



బ్రిక్స్ సదస్సు కోసం జిన్‌పింగ్

## భారత్‌కు వస్తారా.. ఇప్పటికీ క్లారిటీ లేదంటున్న చైనా..

బ్రిక్స్ సదస్సు ప్రారంభానికి ఇంకా 48 గంటల కంటే తక్కువ సమయమే ఉంది. అయినప్పటికీ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్ పర్యటనపై ఇంకా స్పష్టత రాలేదు. సెప్టెంబర్ 12-13 తేదీల్లో న్యూఢిల్లీలో బ్రిక్స్ సదస్సు జరగనుంది. అయితే జిన్‌పింగ్ భారత్‌కు వస్తారా? వస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక భేటీ ఉంటుందా? అనే అంశాలపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. చైనా విదేశాంగ శాఖను జిన్‌పింగ్ పర్యటన గురించి ప్రశ్నించగా.. తమ వద్ద ఆయన పర్యటనకు సంబంధించి అధికారిక సమాచారం లేదని తెలిపింది.

2



ఆస్తి కోసం కొడుకు చేసిన

## కుట్రలకు సుప్రీంకోర్టు చెక్.. తల్లి కాళ్లు పట్టుకోమని ఆదేశం..

ఓ వ్యక్తి మోసపూరితంగా తల్లిదండ్రుల ఆస్తిని తన సొంతం చేసుకోవాలని అనుకున్నాడు. ఇందుకోసం నకిలీ పత్రాలను తయారు చేశాడు. ఆస్తి తనదేనంటూ సుప్రీంకోర్టుకు వెళ్లాడు. తల్లిదండ్రులను మోసం చేయాలని భావించిన అతడికి సుప్రీంకోర్టు ఊహించని షాక్ ఇచ్చింది. పిటిషన్‌ను కొట్టివేయడమే కాకుండా.. తల్లి పాదాలు తాకి క్షమాపణ కోరమని అతడిని ఆదేశించింది. ఆ వివరాల్లోకి వెళితే.. ఢిల్లీకి చెందిన ఓ వృద్ధ జంట ఎంతో కష్టపడి బిల్డింగ్ కట్టుకుంది. ఆ బిల్డింగ్‌లోని ఫస్ట్ ఫ్లోర్‌లో ఆ దంపతుల కొడుకు, కోడలు ఉంటున్నారు. ఆ బిల్డింగ్ మొత్తాన్ని సొంతం చేసుకోవాలని వృద్ధ దంపతుల కుమారుడికి బుద్ధి పుట్టింది.

2



ఏఐ ఫేక్ వీడియోలతో మోసాలు..

## ప్రజలకు ప్రియాంక గాంధీ ఆఫీస్ హెచ్చరిక..

సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ వాద్రా పేరుతో సర్క్యులేట్ అవుతున్న ఏఐ ఫేక్ వీడియోలను నమ్మి మోసపోవద్దని ఆమె ఆఫీస్ ప్రజలను హెచ్చరించింది. సైబర్ నేరగాళ్లు ప్రియాంక గాంధీ వాయిస్, ముఖంతో ఏఐ వీడియోలు సృష్టిస్తున్నారని పేర్కొంది.

ఉద్యోగులు, పెన్షనర్లకు

## మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం



2

ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. వారు కోరుకున్న విధంగా ఆరోగ్య సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. జులై 17 నుంచి నూతన ఈహెచ్‌ఎస్ సదుపాయం అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈహెచ్‌ఎస్ పరిధిలో 17 లక్షలకు పైగా లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు.



2

## శాసన మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యుల వాకౌట్

## మంత్రి తుమ్మలపై బీజేపీ ఎమ్మెల్యేల ప్రశంసలు



2

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పనితీరుపై బీజేపీ ఎమ్మెల్యేలు పాయల శంకర్, రాకేష్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. మంత్రిగా తుమ్మల చాలా బాగా పనిచేస్తున్నారని.. తాము ఇలాంటి మంత్రిని చూడలేదని పేర్కొన్నారు. ఎప్పుడైనా ఫోన్ చేసినా తుమ్మల స్పందిస్తారని.. ఆదివారం రోజున కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు. పనిలో ఉన్న సమయంలో ఫోన్ ఎత్తలేకపోయినా తిరిగి కాల్ చేసి మాట్లాడతారని చెప్పారు.

## ఆర్టీసీని నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం: మంత్రి పొన్నం



2

ఆర్టీసీ పేద ప్రజలకు లైఫ్ లైన్ లాంటిదని తెలంగాణ రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకార్ అభివర్ణించారు. గురువారం అసెంబ్లీలో ఆర్టీసీపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌లో మినీ ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని చూస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరంలో 540 ఎలక్ట్రికల్ బస్సులు నడుస్తున్నాయని వివరించారు.

## కనీస వేతనాలు చెల్లించడంలో దేశానికి తెలంగాణ ఆదర్శం: మంత్రి వివేక్

హైదరాబాద్,

కనీస వేతనాలు చెల్లించడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి తెలిపారు. సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పారు. గురువారం తెలంగాణ అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు.అయితే ఇప్పటికే ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ సమస్యలపై ప్రభుత్వం కమిటీ వేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నదీమ్ కమిటీ నివేదిక వచ్చిన తర్వాత ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ఆలోచిస్తున్నామని చెప్పారు. అందుకోసం త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి వివేక్ వెంకట స్వామి ప్రకటించారు.



# బ్రిక్స్ సదస్సు కోసం జిన్‌పింగ్ భారత్‌కు వస్తారా.. ఇప్పటికీ క్లారిటీ లేదంటున్న చైనా..

ఇంటర్నెట్ డెస్క్:

బ్రిక్స్ సదస్సు ప్రారంభానికి ఇంకా 48 గంటల కంటే తక్కువ సమయమే ఉంది. అయినప్పటికీ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్ పర్యటనపై ఇంకా స్పష్టత రాలేదు. సెప్టెంబర్ 12-13 తేదీల్లో న్యూఢిల్లీలో బ్రిక్స్ సదస్సు జరగనుంది. అయితే జిన్‌పింగ్ భారత్‌కు వస్తారా? వస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక భేటీ ఉంటుందా? అనే అంశాలపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. చైనా విదేశాంగ శాఖను జిన్‌పింగ్ పర్యటన గురించి ప్రశ్నించగా.. తమ వద్ద ఆయన పర్యటనకు సంబంధించి అధికారిక సమాచారం లేదని తెలిపింది. జిన్‌పింగ్ భారత్‌కు వస్తే.. ఏడు సంవత్సరాల తర్వాత ఆయన భారత పర్యటన చేసినట్లవుతుంది. జిన్‌పింగ్ భారత్ పర్యటన ఖరారైతే అందరి దృష్టి ప్రధానంగా మోదీ-జిన్‌పింగ్ ద్వైపాక్షిక సమావేశంపైనే ఉంటుంది. 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత భారత్-చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. సరిహద్దులో ఉద్రిక్తతలు, పరస్పర అనుమానాలు రెండు దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక సంబంధాలపై ప్రభావం చూపాయి. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య సంబంధాలను క్రమంగా మెరుగుపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ కూడా చైనా ఉత్పత్తులపై 2020లో విధించిన కొన్ని ఆంక్షలను సడలించింది. రెండు దేశాల మధ్య రాజకీయ విభేదాలు కొనసాగుతున్నప్పటికీ వాణిజ్య సంబంధాలు మాత్రం బలంగానే ఉన్నాయి. గత ఏడాది భారత్-చైనా ద్వైపాక్షిక వాణిజ్యం 12.4 శాతం పెరిగి 155 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరింది. పదేళ్ల క్రితం నమోదైన 71.6 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఇది రెట్టింపు కంటే ఎక్కువ. ఈ ఏడాది ఇప్పటివరకు ఇరు దేశాల మధ్య వాణిజ్యం రికార్డు స్థాయిలో జరిగింది. భారత్-చైనా సంబంధాలపై బీజింగ్ నుంచి వచ్చిన తాజా వ్యాఖ్యలు కూడా ఆసక్తికరంగా ఉన్నాయి . ఇరు దేశాలు పోటీదారులు కాదని, భాగస్వాములని పేర్కొంది. ఒకరి అభివృద్ధికి మరొకరు అవకాశాలు కల్పించుకుంటూ ముందుకు సాగాలని జిన్‌పింగ్, మోదీ భావిస్తున్నట్లు చైనా విదేశాంగ శాఖ పేర్కొంది. అయితే ఈ వ్యాఖ్యలకు అనుగుణంగా వాస్తవ సంబంధాలు ఎంతవరకు ముందుకు వెళ్తాయన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న.

# ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై అసెంబ్లీలో చర్చ..

### ప్లాంట్ల ఏర్పాటుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
### అధిక వ్యయం ప్రధాన సవాల్‌గా మారింది
### కేంద్రం నిబంధనలు సడలిస్తే మరింత పెట్టుబడులు
### పారిశ్రామిక వృద్ధితో భారీగా డిమాండ్
### ఆయా గ్రామాల్లో మైక్రో గ్రిడ్‌ల ఏర్పాటుకు కసరత్తు
### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలో ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రిజర్వాయర్లపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా అధ్యయనం చేస్తున్నాయని చెప్పారు. నాగార్జునసాగర్, శ్రీశైలం సహా పలు రిజర్వాయర్లను పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక అంశాలపై చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా సభ్యులు సోలార్ పవర్‌పై ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి వివరణ ఇస్తూ కీలక విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు తమ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని తెలిపారు. అయితే, దీనికి అధిక వ్యయం ప్రధాన సవాల్‌గా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల కారణంగా ఒక్క మెగావాట్‌కు రూ.1.30 కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు. కేంద్రం నిబంధనలు సడలిస్తే పెట్టుబడులు మరింత పెరుగుతాయని భట్టి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ డిమాండ్ 19 వేల మెగావాట్లకు చేరిందని.. పారిశ్రామిక వృద్ధితో డిమాండ్ భారీగా పెరుగుతోందన్నారు. మరోవైపు, విద్యుత్ సబ్సిడీల కోసం ఏటా రూ.19 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అలాగే, సోలార్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపైనా కాంగ్రెస్ సర్కార్ దృష్టి పెట్టిందని ఉప ముఖ్యమంత్రి భట్టి పేర్కొన్నారు. ఈ మేరకు అమ్రాబాద్‌లో 80 గ్రామాల సోలరైజేషన్‌కు పైలట్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఆయా గ్రామాల్లో మైక్రో గ్రిడ్‌ల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. మరోవైపు, గిరిజన ప్రాంతాల్లో సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహిస్తామని చెప్పారు. ఇందుకోసం 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రైతులు, ప్రజలు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. అలాగే, సోలార్ విద్యుత్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యేలకు భట్టి విక్రమార్క సూచించారు.

# ఆస్తి కోసం కొడుకు చేసిన కుట్రలకు సుప్రీంకోర్టు చెక్.. తల్లి కాళ్లు పట్టుకోమని ఆదేశం..

ఇంటర్‌నెట్ డెస్క్:

ఓ వ్యక్తి మోసపూరితంగా తల్లిదండ్రుల ఆస్తిని తన సొంతం చేసుకోవాలని అనుకున్నాడు. ఇందుకోసం నకిలీ పత్రాలను తయారు చేశాడు. ఆస్తి తనదేనంటూ సుప్రీంకోర్టుకు వెళ్లాడు. తల్లిదండ్రులను మోసం చేయాలని భావించిన అతడికి సుప్రీంకోర్టు ఊహించని షాక్ ఇచ్చింది. పిటిషన్‌ను కొట్టివేయడమే కాకుండా.. తల్లి పాదాలు తాకి క్షమాపణ కోరమని అతడిని ఆదేశించింది. ఆ వివరాల్లోకి వెళితే.. ఢిల్లీకి చెందిన ఓ వృద్ధ జంట ఎంతో కష్టపడి బిల్డింగ్ కట్టుకుంది. ఆ బిల్డింగ్‌లోని ఫస్ట్ ఫ్లోర్‌లో ఆ దంపతుల కొడుకు, కోడలు ఉంటున్నారు. ఆ బిల్డింగ్ మొత్తాన్ని సొంతం చేసుకోవాలని వృద్ధ దంపతుల కుమారుడికి బుద్ధి పుట్టింది. ఈ నేపథ్యంలోనే నకిలీ పత్రాలు సృష్టించాడు. ఆ బిల్డింగ్‌కు తానే యజమానినని చెప్పుకోవటం మొదలెట్టాడు. దీంతో వృద్ధ దంపతులు కోర్టును ఆశ్రయించారు. జిల్లా కోర్టు, ఢిల్లీ హైకోర్టు వారికి సానుకూలంగా తీర్పును ఇచ్చాయి. దీంతో వృద్ధ దంపతుల కుమారుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. గురువారం ఈ పిటిషన్‌పై జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఆస్తి కోసం తల్లిదండ్రులను కోర్టుకు ఈడ్చిన కుమారుడికి ధర్మాసనం మొట్టికాయలు వేసింది. 'తల్లి పాదాలు తాకి ఆశీర్వాదం తీసుకో. ఆమెను క్షమించమని కోరు' అని ఆదేశించింది. తల్లిదండ్రులను వేధించే వారికి, ఆస్తి కోసం మోసం చేసేవారికి న్యాయస్థానాల నుంచి రక్షణ ఉండదని ధర్మాసనం పేర్కొంది. భారతీయ సమాజంలో.. అన్ని మతాల్లో తల్లికి ఉన్నతస్థానం ఉందని తెలిపింది. కొడుకు పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. 60 రోజుల్లో ఇంటిని ఖాళీ చేయాలని, తల్లిదండ్రులకు పరిహారం ఇవ్వాలని స్పష్టం చేసింది.

# శాసన మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యుల వాకౌట్

హైదరాబాద్,

తెలంగాణ శాసనమండలి నుంచి ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు. గురువారం మండలి ప్రారంభమైన తర్వాత 22ఎపై చర్చించాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పట్టుబట్టారు. అందుకోసం వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను శాసనమండలి చైర్మన్ తిరస్కరించారు. దాంతో బీఆర్ఎస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. చైర్మన్ పోడియం వద్దకు చేరుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. పేపర్లు చించి గాలిలోకి ఎగరేశారు. అనంతరం మండలి నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించిన బీఆర్ఎస్ సభ్యులు బయటకు వెళ్లిపోయారు.

# మద్యం కుంభకోణం కేసులో రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డికి చుక్కెదురు



ఢిల్లీ,

ఏపీలో లిక్కర్ రవాణా కుంభకోణం కేసులో నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డిలకు సుప్రీంకోర్టులో ఊరట లభించలేదు. ముందస్తు బెయిల్ కోరుతూ వారు దాఖలు చేసిన పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. ఇప్పటికే ఈడీ కస్టడీలో ఉన్నారని నిందితుల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలియజేశారు. ఈడీ కస్టడీ నుంచి తిరిగి సిట్ కస్టడీకి తీసుకోవాలని సూచించింది.

### ఇది తీవ్రమైన కేసు: సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

ఇది అత్యంత తీవ్రమైన కేసని, ఇందులో రాజ్ కసిరెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నారని ధర్మాసనంలోని మిగిలిన జడ్జిలకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) కేసుతో పాటు ఇతర దర్యాప్తు సంస్థల కేసులు సమాంతరంగా విచారణ జరిపితే తప్పేమిటని నిందితుల తరపు న్యాయవాదులను సీజేఐ ప్రశ్నించారు. ఈడీ కస్టడీ ముగిసిన తర్వాత, సిట్ కస్టడీకి తీసుకునేందుకు ప్రొడక్షన్ వారెంట్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. ఆ ప్రక్రియ ముగిసిన అనంతరం సంబంధిత కింది కోర్టులో రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని స్పష్టం చేసింది. మెరిట్స్ ఆధారంగా బెయిల్ దరఖాస్తును కోర్టు పరిశీలిస్తుందని తేల్చిచెప్పింది.

# ఏఐ ఫేక్ వీడియోలతో మోసాలు.. ప్రజలకు ప్రియాంక గాంధీ ఆఫీస్ హెచ్చరిక..

న్యూఢిల్లీ,

సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ వాద్రా పేరుతో సర్క్యులేట్ అవుతున్న ఏఐ ఫేక్ వీడియోలను నమ్మి మోసపోవద్దని ఆమె ఆఫీస్ ప్రజలను హెచ్చరించింది. సైబర్ నేరగాళ్లు ప్రియాంక గాంధీ వాయిస్, ముఖంతో ఏఐ వీడియోలు సృష్టిస్తున్నారని పేర్కొంది. ప్రియాంక గాంధీ పేరుతో వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లలో వైరల్ అవుతున్న ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ వీడియోలను క్లిక్ చేయవద్దని ప్రియాంక గాంధీ ఆఫీస్ విజ్ఞప్తి చేసింది. సోషల్ మీడియాలో ప్రియాంక పేరుతో అనుమానాస్పద పోస్టులు కనిపిస్తే వెంటనే 'రిపోర్ట్' లేదా 'బ్లాక్' చేయాలని కోరింది. పెట్టుబడుల పేరిట జరుగుతున్న ఆన్‌లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలని ప్రియాంక గాంధీ ఆఫీస్ ప్రజలను హెచ్చరించింది. ఈ మేరకు గురువారం ఉదయం ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది.

# మంత్రి తుమ్మలపై బీజేపీ ఎమ్మెల్యేల ప్రశంసలు

హైదరాబాద్,

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పనితీరుపై బీజేపీ ఎమ్మెల్యేలు పాయల శంకర్, రాకేష్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. మంత్రిగా తుమ్మల చాలా బాగా పనిచేస్తున్నారని.. తాము ఇలాంటి మంత్రిని చూడలేదని పేర్కొన్నారు. ఎప్పుడైనా ఫోన్ చేసినా తుమ్మల స్పందిస్తారని.. ఆదివారం రోజున కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు. పనిలో ఉన్న సమయంలో ఫోన్ ఎత్తలేకపోయినా తిరిగి కాల్ చేసి మాట్లాడతారని చెప్పారు. పార్టీలు వేరైనా ప్రజలకు మంచి చేస్తే మంచి అని చెప్పాల్సిందేనని ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. ఏదైనా సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్తే ఓపికగా విని.. దాని పరిష్కారం కోసం ఫాలోఅప్ చేస్తారని బీజేపీ ఎమ్మెల్యేలు తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యే వరకూ సంబంధిత అధికారులతో మాట్లాడటంతో పాటు.. మళ్లీ ఫోన్ చేసి పరిస్థితిని వివరిస్తారని చెప్పారు. ఎప్పుడు సమస్య పరిష్కారం అవుతుందో కూడా ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తారని పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు, తోటి మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం: మంత్రి రాజనర్సింహ

హైదరాబాద్,

ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. వారు కోరుకున్న విధంగా ఆరోగ్య సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. జులై 17 నుంచి నూతన ఈహెచ్ఎస్ సదుపాయం అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈహెచ్ఎస్ పరిధిలో 17 లక్షలకు పైగా లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. అర్హులందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. ఓటీపీతో హెల్త్ కార్డు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కూడా కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. గురువారం శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. ఈహెచ్ఎస్ కింద ఏడాదికి రూ.1,056 కోట్ల బడ్జెట్ కేటాయించామని చెప్పారు. నెలకు రూ.88 కోట్ల నిధులు సమకూరుతున్నాయని వివరించారు. ఉద్యోగులు, పెన్షనర్లు 1.5 శాతం చొప్పున చెల్లింపు.. ప్రభుత్వం కూడా అంతే మొత్తం చెల్లిస్తుందని పేర్కొన్నారు. 921 ఆసుపత్రుల్లో ఇన్‌పేషెంట్ వైద్య సేవలు అందుతాయని అన్నారు. ఆ జాబితాలో 114 ప్రభుత్వ, 807 ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 37 వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం 12 జిల్లాల్లో 12 వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. మరో 25 వెల్‌నెస్ కేంద్రాల ఏర్పాటు చేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటివరకు 8,511 కేసులకు రూ.55.14 కోట్ల ప్రీ-ఆథరైజేషన్ చేసినట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు.

# ఆర్టీసీని నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం: మంత్రి పొన్నం

హైదరాబాద్,

ఆర్టీసీ పేద ప్రజలకు లైఫ్ లైన్ లాంటిదని తెలంగాణ రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకార్ అభివర్ణించారు. గురువారం అసెంబ్లీలో ఆర్టీసీపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌లో మినీ ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని చూస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరంలో 540 ఎలక్ట్రికల్ బస్సులు నడుస్తున్నాయని వివరించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన రోజే అసెంబ్లీ నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం టీజీఎస్‌ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఆర్టీసీ డిపోలలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. యాదాద్రి జిల్లాలోని వంగపల్లి మండలంలో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఆసిఫాబాద్, కాగజ్ నగర్‌లో ఆర్టీసీ డిపోల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మిర్యాలగూడలో నూతన డిపో ఏర్పాటుపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. చనిపోయిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

# థాయ్‌లాండ్‌కు వెళ్తున్నారా?.. కొత్త రూల్స్ తెలుసుకోండి.!

ఇంటర్నెట్ డెస్క్: థాయ్‌లాండ్‌కు వెళ్లాలని ప్లాన్ చేస్తున్న భారతీయ ప్రయాణికులు కొత్త నిబంధనలను తెలుసుకోవాలి. సెప్టెంబర్ 15, 2026 నుంచి భారతీయ సాధారణ పాస్‌పోర్ట్‌దారులు వీసా లేకుండా థాయ్‌లాండ్‌లో ఉండే గడువులో మార్పు వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రయాణికులు పాటించాల్సిన నిబంధనలు, వెంట తీసుకెళ్లాల్సిన పత్రాలపై బ్యాంకాక్‌లోని భారత రాయబార కార్యాలయం పలు సూచనలు చేసింది.

వీసా లేకుండానే థాయ్‌లాండ్‌కు వెళ్లొచ్చు

భారతీయ పర్యాటకులు వీసా లేకుండానే థాయ్‌లాండ్‌కు వెళ్లవచ్చు. అయితే సెప్టెంబర్ 15 నుంచి వీసా మినహాయింపు కింద అక్కడ ఉండే గడువును 60 రోజుల నుంచి 30 రోజులకు తగ్గించారు. అంటే పర్యాటకం కోసం వెళ్లే భారతీయ సాధారణ పాస్‌పోర్ట్‌దారులు ముందుగా వీసా తీసుకోవాల్సిన అవసరం లేదు. అయితే గరిష్ఠంగా 30 రోజుల వరకు మాత్రమే ఉండేందుకు అనుమతి ఉంటుంది.

పాస్‌పోర్ట్ ఆరు నెలలు చెల్లుబాటులో ఉండాలి

థాయ్‌లాండ్‌కు చేరుకునే తేదీ నుంచి మీ పాస్‌పోర్ట్ కనీసం ఆరు నెలలు చెల్లుబాటులో ఉండాలి. కాబట్టి ప్రయాణానికి ముందే పాస్‌పోర్ట్ గడువు తేదీని చెక్ చేసుకోవడం మంచిది. పాస్‌పోర్ట్ గడువు దగ్గరలో ఉంటే ముందుగానే దాన్ని రెన్యువల్ చేసుకోవాలి.

# అక్టోబర్‌లో చిన్న పత్రికల భారీ ఎగ్జిబిషన్

## లావణ్య మృతదేహానికి నివాళులు.. ప్రజా గాయని వేముల పుష్ప



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన గుండాల లావణ్య మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన.,ప్రజా గాయిని ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క తదితరులు ఉన్నారు.

## దళితులు నడిచిన ప్రాంతాన్ని పసుపు నీటితో శుద్ధి చేయడంపై ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కి ఫిర్యాదు



హైద్రాబాద్,అన్వేషనేత్రం:

07-09-2026న ఎర్రవెల్లిలోని మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు ఫామ్‌హౌస్ వైపు షెడ్యూల్డ్ కాస్ట్ (దళిత) సమాజానికి చెందిన పలువురు శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం, దళితులు నడిచినట్లు చెప్పబడుతున్న ప్రజా రహదారి/ప్రాంతాన్ని కొంతమంది వ్యక్తులు "మైలైంది/అపవిత్రమైంది" అనే భావనతో పసుపు నీటిని చల్లి "శుద్ధీకరణ కార్యక్రమం" నిర్వహించినట్లు వీడియోలు, ఫోటోలు మరియు సోషల్ మీడియా పోస్టులు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటన దళితుల ఆత్మగౌరవాన్ని, మానవ గౌరవాన్ని కించపరిచే విధంగా ఉందని పేర్కొంటూ నల్గొండ జిల్లా కు చెందిన దళిత నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలిసి ఎస్సీ డిపార్ట్మెంట్ తరపున నల్గొండ జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం లో ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 10/09/2026 గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ కి ఫిర్యాదు అందజేసి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న వీడియోలు, ఫోటోలు, సోషల్ మీడియా పోస్టులను పరిశీలించి, కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులను గుర్తించి సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. ఈ ఘటనలో నిజానిజాలను నిర్ధారించి, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్) చట్టంతో పాటు వర్తించే ఇతర చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఫిర్యాదు కార్యక్రమంలో పాల్గొన్న పెరికే ఆంజనేయులు పెరికే హరిప్రసాద్ రెడపాక విజయ్ కుమార్ మంద శ్యాం కుమార్ వెంకటరత్నం అంజయ్య యాదయ్య సునీల్ శేఖర్ మహేష్ సుభాష్ పవన్ పాల్గొన్నారు.

## ఆదిమల్ల ఎల్లయ్య కుటుంబానికి 50 కేజీ బియ్యం వితరణ



నల్గొండ,అన్వేషనేత్రం :

కనగల్ మండలం తుర్కపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 1 వ వార్డుకు చెందిన ఆదిమల్ల ఎల్లయ్య కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే 1వ వార్డు మెంబర్ మతి ఆదిమల్ల శ్రీలత దేవేందర్ వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా,ఆదిమల్ల ఎల్లయ్య దశదిన కార్యక్రమాల నిమిత్తం 50 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

## దళితులు నడిచిన నేలను బి.ఆర్.ఎస్ శుద్ధి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి..

కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద పసుపు నీళ్లతో శుద్ధి చేయడంపై నిరసన..

దళిత సమాజానికి బీఆర్ఎస్ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలి..

హైద్రాబాద్,అన్వేషనేత్రం:

మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ వద్దకు దళితులు వచ్చారనే కారణంతో బీఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేయడాన్ని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ఘటనను నిరసిస్తూ గురువారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ దళితులను చిన్నచూపు చూడటం, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్య సమాజంలో సరికాదన్నారు. ఇలాంటి చర్యలు సామాజిక సమానత్వానికి విరుద్ధమని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కేటీఆర్, హరీష్‌రావు ను ఓడిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అసభ్య పదజాలం ఉపయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కొత్తపల్లి తిరుపతి తెలిపారు. ప్రజా ప్రతినిధుల పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. తక్షణమే బీఆర్ఎస్ నాయకులు దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రమేష్, రాజేందర్, చరణ్, స్వామి అరుణ్, ఆకాష్, కుశాల్, ఆంజనేయులు, వెంకటేష్, అఖిల్, రాజు, సాయి, రాము, శివ తదితరులు పాల్గొన్నారు.




### -విజేతలకు నగదు బహుమతి.. 'చిన్న పత్రికల' అసోసియేషన్ ప్రకటన

హైదరాబాద్,అన్వేషనేత్రం:

సెప్టెంబర్10 చిన్న పత్రికల ఎడిటర్లు స్వయం ఉపాధితో జీవనం సాగిస్తున్నారని,తమకు తాము ఉపాధి కల్పించుకుంటూ మరికొంతమందికి ఉపాధి కల్పిస్తున్నారని వారి సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని 'తెలంగాణ స్మాల్, మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్' రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో యూసుఫ్ బాబు అధ్యక్షతన నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్న పత్రికల నిర్వహణలో ఎడిటర్లు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, బిల్స్ పెండింగులో ఉన్నాయని, గత కొంతకాలంగా రెగ్యులర్గా ప్రభుత్వం ఇచ్చే ప్రకటనలను ఇవ్వడంలేదని ఆయన అన్నారు.

**అక్టోబర్‌లో పత్రికల ఎగ్జిబిషన్ -- త్రిభాషా పోటీలు**

చిన్న పత్రికల విశిష్టతను ప్రపంచానికి తెలియజేసేందుకు అక్టోబర్‌లో రెండు రోజుల పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పత్రికలతో భారీ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ దినపత్రికలు, మ్యాగజైన్స్ విభాగాల్లో ప్రదర్శనలు ఉంటాయి. ప్రతి విభాగంలోనూ ఉత్తమ పత్రికలకు నగదు పురస్కారాలు,జ్ఞాపికలు, సర్టిఫికెట్స్ ఇస్తామని ప్రథమ (రూ. 10,000), ద్వితీయ (రూ. 7,000), తృతీయ (రూ. 3,000) నగదు బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నామని పేర్కొన్నారు. ఎగ్జిబిషన్‌లో పాల్గొనే దినపత్రికలు రూ. 2,000, మ్యాగజైన్లు రూ. 1,000 రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమానికి మంత్రులను, ఇరు రాష్ట్రాల సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్లను, మీడియా అకాడమీ చైర్మన్ లను ఆహ్వానించనున్నట్లు వెల్లడించారు. వేదిక వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు.





**ప్రభుత్వ ప్రకటనలు, ఇంటి స్థలాలపై పోరు**

సంఘం ప్రధాన కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ.. గత 8 నెలలుగా చిన్న పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు విడుదల కాకపోవడం శోచనీయమన్నారు. ఆందోళన బాటపడితే తప్ప ప్రకటనలు ఇచ్చే పరిస్థితి లేదని, జర్నలిస్టులకు ఇంటి స్థలాల సాధనపై కూడా స్పష్టమైన కార్యాచరణతో ముందడుగు వేస్తామన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి ఆజం ఖాన్,రాష్ట్ర నాయకులు మాతంగి దాస్ ,గోళ్ళ రమేష్ కె. రాజిరెడ్డి గడ్డమీది బాలరాజు,సలీం పాషా, డి. బాలకృష్ణ, సాజిదా సికందర్,మక్సూద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్యుఐ అధ్యక్షుడిగా అల్లి అంజన్ నియామకం

శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం





హైదరాబాద్ , అన్వేషనేత్రం:

నల్లగొండ జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడిగా అల్లి అంజన్ నియామకం శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,విద్యార్థి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ,ఎన్ఎస్యుఐ ని జిల్లాలో మరింత బలోపేతం చేయడంలో అల్లి అంజన్ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ కు ఘన నివాళులు

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

అన్వేషనేత్రం, హైదరాబాద్ :

భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం,అణచివేతకు ఎదురొడ్డి, అన్యాయానికి తలవంచకుండా, పేదలు--బలహీన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నానుఐలమ్మ జీవితం మనకు ఒక గొప్ప సందేశం ఇస్తుంది పరిస్థితులు ఎంత ప్రతికూలంగా ఉన్నా... న్యాయం కోసం నిలబడే ధైర్యం ఉంటే మార్పు సాధ్యమే. నేటి యువత ఐలమ్మ గారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి. కులం, మతం, ప్రాంతం అనే భేదాలకు అతీతంగా విద్య, విజ్ఞానం, కష్టపడి పనిచేయడం, సామాజిక బాధ్యత, మహిళా గౌరవం, సమానత్వం కోసం ముందుకు సాగాలి. చరిత్రలో గొప్పవారిని కేవలం జయంతి, వర్ధంతి రోజుల్లో గుర్తు చేసుకోవడం కాదు...వారి ఆశయాలను మన జీవితాల్లో ఆచరించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి. వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఎల్లప్పుడూ మార్గదర్శకం కావాలి. జోహార్ వీరవనిత చాకలి ఐలమ్మ జోహార్ తెలిపారు.







తెలంగాణ ఉద్యమ వీర వనిత,మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన,వీరనారి చాకలి అయిలమ్మ గారి వర్ధంతి సందర్భంగా ఇవే మా ఘన నివాళులు;
డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ గారు
పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ప్రజల గొడవే.. కాళోజీ గొడవ



అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి/ అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి అంటూ ప్రజల గొడవను తన గొడవగా చెప్పినవాడు. పరుల కష్టం చూసి పగిలిపోవును గుండె /మాయ మర్మము చూసి మండిపోవును ఒళ్ళు అంటూ తన సున్నితపు మనసును ఆవిష్కరించిన మానవీయకవి, అన్నపు రాశులు ఒకచోట ఆకలి మంటలు ఒకచోట/ సంపదలన్నీ ఒకచోట గంపెడు బలగం ఒకచోట అంటూ సమసమాజ నిర్మాణానికి కదం తొక్కిన ఉద్యమవీరుడు. కోటిన్నర మేటి ప్రజల గొంతొక్కటి గొడవ ఒక్కటి/ తెలంగాణ నిలిచి గెలిచి ఫలించాలి భారతాన అని స్వప్నించిన ప్రజాకవి కాళోజీ. పోరుగడ్డ ఓరుగల్లులో ఉద్భవించిన ఒక నిప్పుకణం దావానలంగా మారి యావత్ తెలంగాణలో ఉద్యమ ఆకాంక్షలను రేకెత్తించి వీర తెలంగాణ నుదుటన సింధూరమైన నిలిచింది. ఆ నిప్పుకణం పేరు కాళోజీ. మనిషి జీవితంలో ఉద్యమం ఒక భాగం కావడం సహజం కానీ జీవితమే ఉద్యమంగా మారడం కేవలం కాళోజీలోనే చూసాం. నిజాం రాజ్యాన్ని ప్రతిఘటించడం దగ్గర నుండి నక్సలైట్లపై హింసను ఖండించే వరకు ఆయన అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉన్నారు. ఆర్యసమాజ్ కార్యకలాపాలు, గ్రంథాలయ ఉద్యమం, ఆంధ్ర మహాసభ, భారత స్వాతంత్ర్య పోరాటం, హైదరాబాద్ విమోచన ఉద్యమం ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటం, పౌర హక్కులు, తెలంగాణ ఉద్యమం ఇలా ఈ గడ్డను తాకిన, శాసించిన ఏ ఉద్యమానికైనా కాళోజీ తన రెండు చేతులతో ఆహ్వానం పలికి ఆవాహన చేసుకున్నాడు ఉద్యమకారుడుగానే మాత్రమే కాక కవిగా, కథకుడిగా ఉద్యమాలకు ఆలంబనయ్యాడు ఈ క్రమంలో మూడుసార్లు జైలు జీవితం అనుభవించాడు. కాళోజీ ఒక బక్క పలుచని మనిషి అయినా ఆయన శరీరంలో వజ్రతుల్యమైన ఒక దీక్ష ప్రచండ వాయువు లాంటి ఆవేశం దాగి ఉన్నాయి. 1914 సెప్టెంబర్ 9న ఇప్పటి కర్ణాటకలోని బీజాపూర్ జిల్లాలోని రెట్టిహళ్లి గ్రామంలో ఆయన జన్మించాక కుటుంబం అక్కడనుండి వరంగల్ జిల్లాలోని మడికొండకు వచ్చి స్థిరపడింది. భారత నాయకత్వానికి ప్రశ్నార్థకంగా బ్రిక్స్ సదస్సు తల్లికి ద్వితీయ పుత్రుడిగా తెలంగాణ తల్లికి అద్వితీయ పుత్రుడుగా గుర్తింపు పొందాడు. జీవిత పరిశీలన, పోరాటానుభవాలు కాళోజీలో గాఢమైన తాత్విక దృష్టికి కారణమైనాయి. తల్లి నుండి కన్నడ తండ్రి నుండి మరాఠి సానెగురూజీ వంటి సాధువుల నుండి నిరాడంబరత నేర్చుకున్నాడు. గార్లపాటి రాఘవరెడ్డి శిష్యరికంవల్ల కవిత్వ పరిమళాలను వెదజల్లి సమాజ శ్రేయస్సుకోసం పాటుపడ్డాడు పోరాట నిరాడంబరత ఆయన జీవితం. ఆయన సంభాషణలో తెలంగాణ యాస భాష ఎంతో సహజంగా, స్వచ్ఛంగా, సరళంగా ఉంటాయి. కవిగాను, అనువాదకుడిగాను ఆయన పండితులను, సాహిత్య విమర్శకులను చాలా గౌరవంగా చూడటం ఆశ్చర్యం. విశ్వనాథ సత్యనారాయణ భావజాలంతో ఎంత విభేదించేవాడో ఆయన వ్యక్తిత్వాన్ని, పాండిత్యాన్ని అంత గౌరవించేవాడు. ఆయనకు ప్రత్యేక ఆస్తి అంటూ ఏమీ లేదు చిన్నప్పటినుండి అన్న అయిన రామేశ్వరరావు ఆయన అవసరాలను తీర్చుకుంటూ వచ్చాడు. అప్పట్లో తెలంగాణ గడ్డపై సమాంతరంగా సాగిన పలు ఉద్యమాలకు కాళోజీ ఇల్లు కేంద్రంగా ఉండేది. ఈ ఉద్యమాలన్నీ సామాజిక జీవితంలోకి తెచ్చిన విలువలలోని మంచిని స్వీకరించడంవల్ల కావచ్చు కాళోజీకి తనదైన విశిష్ట వ్యక్తిత్వం అలబడింది. సమాజ సంఘర్షణల వెంట నడిచిన వ్యక్తి కాబట్టే కాళోజీ మన హృదయాలలో సుస్థిర స్థానం స్థాపించుకున్నాడు. కవులు, విమర్శకులు చెప్పుకునే భాష, భావం, శిల్పం, ధ్వని, అలంకారాలు ఇలాంటివి పట్టించుకోకుండా తాను చెప్పదలుచుకున్నది కుండబద్దలు కొట్టినట్లు చెప్పడమే కాళోజీ కవిత్వం. ఆయన ఎజెండా కేవలం ప్రజలు. వాళ్లకు ఏమాత్రం ఇబ్బంది కలిగినా అవతల వ్యక్తి ఎంత పెద్ద నాయకుడైనా, ఎంత ఆత్మీయుడైన, ఎంత ధనవంతుడైన, చివరికి ఆ భగవంతుడే ఉన్నా కాళోజీ ఎదిరించి తీరుతాడు ఈ లక్షణాలే కాళోజీని ప్రజాకవి చేసింది. కాళోజీ బయటకు ఎంత గంభీరంగా ఉండేవారో లోపల అంత సున్నితమైన హృదయం ఆయనది. అతి చిన్న విషయాలకు కూడా తీవ్రంగా చలించిపోయేవారు. ఆయన మిత్రులు, ఉద్యమ నేతలు, కవులు, కళాకారులతోనే రోజంతా మాట్లాడుతుంటే ఉండేవారు వాళ్ళు ఉన్నప్పుడు ఆయన ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా కనిపించేవారు వారు లేనప్పుడు ఒక్కసారిగా మౌనిలా మారిపోయేవాడు పుస్తకాలు చదువుకోవడం, లేదంటే ఒక్కడే పేక ముక్కలు వేసుకుని ఆడేవాడు అన్నింటికీ మించి ఆయనకు క్రికెట్ అంటే ప్రాణం సచిన్ టెండుల్కర్ అంటే ఆయనకు విపరీతమైన అభిమానం. కాళోజీ అంటే ఓ నిర్భీతికి ప్రతీక, ఓ ధిక్కార స్వరం, ఓ చెమ్మగిల్లిన కన్ను, ఓ ప్రవక్త, ఓ ప్రజాకవి ఒక్క మాటలో చెప్పాలంటే ఓ నికార్సయిన తెలంగాణ బిడ్డ. ఆయనను స్మరించుకోవడం అంటే ఆయన వ్యక్తిత్వాన్ని, ఆయన వదిలిన వెళ్లిన విలువలని గౌరవించడం, అంతకుమించి ఆచరించడం. అలా ఆచరించగలిగినప్పుడే కాళోజీకి నిజమైన నివాళి సమర్పించినట్లు అవుతుంది. ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాణం తోనే పాతరేస్తాం అన్న ఆయన ఉద్యమ భావన ఇంకా మిగిలి ఉంది. ఈ మిగిలిన దాన్ని తెలంగాణ ప్రజలు ఆఖరి గొడవగా ఉద్యమించవలసింది ఇంకా ఉండనే ఉంది. ప్రజాస్వామ్యాన్ని, మానవ హక్కులను పరిరక్షించే బాధ్యత మనకు ఉందంటూ కాళోజీ ఎల్లప్పుడూ మనకు గుర్తు చేస్తూనే ఉంటాడు.

# నింగినంటిన బంగారం ధరలు

ముంబయి :

భారత మార్కెట్‌లో బంగారం ధరలు ఆకాశాన్ని అంటాయి. దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో 10 గ్రాముల పసిడి ఏకంగా రూ.1,06,000 ఎగువన నమోదయ్యింది. అమెరికా అధిక టారిఫ్‌లకు తోడు డాలర్‌తో రూపాయి విలువ రికార్డ్ స్థాయిలో పతనం కావడం బంగారం ధరలకు ఆజ్యం పోస్తోంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.400 పెరిగి రూ.1,06,070కు చేరింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.1,05,200గా నమోదయ్యింది. గడిచిన ఏడు సెషన్లలో ఈ లోహం ధర ఏకంగా రూ.5,900 ఎగిసింది. 2024 డిసెంబర్ 31న రూ.78,950 వద్ద నమోదయిన బంగారం.. ప్రస్తుత ఏడాదిలో ఇప్పటి వరకు రూ.34.35 శాతం పెరిగింది. మంగళవారం కిలో వెండిపై రూ.100 పెరిగి రూ.1,26,100కి చేరింది. గడిచిన మూడు సెషన్లలో కిలో వెండిపై రూ.7,100 పెరగడం గమనార్హం. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు ఈ లోహం ధర ఏకంగా 40.58 శాతం ఎగిసింది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి 89,700గా పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్క ఔన్స్ పసిడి ధర 3,477.41 డాలర్లకు చేరింది. అమెరికా టారిఫ్‌ల అనిశ్చితి, ఫెడ్ స్వతంత్రతపై ఆందోళనలు, వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు, భౌగోళిక ఆందోళనలు బంగారు ధరలను పెంచాలని నిపుణులు భావిస్తున్నారు.



# అమెరికా నుంచి నిలిచిపోయిన ఆర్డర్లు

## ఆగిన వస్త్ర పరిశ్రమ ఉత్పత్తి

## ప్రమాదంలో నాలుగు లక్షల ఉద్యోగాలు

## దిక్కుతోచని స్థితిలో రొయ్య రైతులు

## ఇది మేల్కొలుపు కావాలి :రఘురాం రాజన్

బిజినెస్ డెస్క్ :

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా విధించిన అదనపు టారిఫ్‌ల ప్రభావం దేశంపై తీవ్రంగా పడుతోంది. బుధవారం ఉదయం నుండి 50 శాతం టారిఫ్‌లు అమలులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఆ టారిఫ్‌లు అమలులోకి వచ్చిన 24 గంటల్లోనే (గురువారం ఉదయానికి) అనేక రంగాలు తీవ్ర కుదుపునకు గురయ్యాయి. టెక్స్‌టైల్, ఆభరణాలు, ఆటోమొబైల్, సముద్ర ఉత్పత్తులు, ఫర్నీచర్, తోలు, సిరామిక్స్, కెమికల్స్, కార్పెట్స్ తదితర రంగాలకు మన దేశం నుండి ఎగుమతులు నిలిచిపోయాయి ఈ రంగాలకు అమెరికా నుండి ఆర్డర్లు నిలిచిపోయినట్లు సమాచారం. గురువారం సాయంత్రానికి గుజరాత్ సూరత్, తిరుప్పూర్, నోయిడాలోని వస్త్ర పరిశ్రమలలో ఉత్పత్తి ఆగిపోయింది. అభరణాలు, వజ్రాల తయారీదారులు నిలిచిపోయిన స్టాక్ విక్రయాలపై దృష్టి పెట్టడంతో తాత్కాలికంగా తయారీని తగ్గించారు. ప్రత్యామ్నాయ మార్కెట్లు చూడాలని ఈ రంగాలకు చెందిన వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇదే మాదిరి పరిస్థితి మరికొద్దిరోజులు కొనసాగితే దేశ వ్యాప్తంగా మూడు లక్షలమంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదముందని అంచనా! కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించిన సమాచారం మేరకు అధిక టారిఫ్‌లతో 48.2 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.4 లక్షల కోట్ల) విలువైన ఎగుమతులపై ప్రభావం పడింది. రోజులు గడిచే కొద్ది ఇది మరింతగా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ పరిస్తితి భారత్‌కు మేల్కొలుపు కావాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. "ఏ ఒక్క వాణిజ్య భాగస్వామిపైనా ఎక్కువగా ఆధారపడ కూడదు. అమెరికా వాణిజ్యం, పెట్టుబడులు, ఫైనాన్స్ అన్నింటినీ ఆయుధంగా మలుచుకుంటోంది." అని ఆయన అన్నారు.

### రొయ్యలపై 60శాతం..

రొయ్యలపై ట్రంప్ అదనంగా 50 శితం టారిఫ్ విధిస్తే ఆచరణలో అది 60శాతానికి చేరింది. 50 శాతం టారిఫ్‌లకు అదనంగా 5.76 శాతం కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ, 3.96 శాతం యాంటీ డంపింగ్ డ్యూటీలు చెల్లించాల్సి ఉండటమే దీనికి కారణం. రాష్ట్రంలో ఈ రంగంపై 40 లక్షల మందిదాకా ఆధారపడి ఉన్నారు. దేశం మొత్తంలో 241 అక్వా ఎగుమతిదారులుంటే.. అందులో 171 మంది ఆంధ్రలోనే ఉన్నారు. అమెరికా టారిఫ్‌లతో పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని వీరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయం చూపాలని, దేశీయ వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలని వీరు కోరుతున్నారు.

### వస్త్రపరిశ్రమపై తీవ్ర ప్రభావం

అధిక టారిఫ్‌లు వస్త్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రధానమంత్రి మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. వస్త్ర పరిశ్రమ హబ్‌లుగా ఉన్న తిరుప్పూర్, సూరత్, నోయిడాలోని ఎగుమతి ఆధారిత టెక్స్‌టైల్, అప్పారెల్ యూనిట్లలో వాటి యాజమాన్యాలు తయారీని నిలిపివేశాయి. అమెరికాలో భారత ఉత్పత్తులు పోటీపడే పరిస్థితి లేదని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఐఇఒ) అభిప్రాయపడింది. భారతదేశ ఎగుమతుల అవకాశాలను ఇకపై వియత్నాం, బంగ్లాదేశ్ వంటి దేశాలు దక్కించుకోవచ్చని పేర్కొంది. భారత టెక్స్‌టైల్ ఎగుమతుల్లో మూడో వంతు ఒక్క అమెరికాకు వెళ్తున్నాయి. అధిక టారిఫ్‌లు దాదాపు రూ.72వేల కోట్ల విలువ చేసే ఎగుమతులపై ప్రభావం చూపాయి.

### డైమాండ్ పాలిషర్ల ఆదాయం 30 శాతం పతనం : క్రిసిల్

ట్రంప్ టారిఫ్‌లతో భారతీయ డైమండ్ పాలిషర్ల ఆదాయం 28–30 శాతం పడిపోనుందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. రత్నాలు, ఆభరణాలపై విధించిన 50 శాతం సుంకాలతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025–26లో ఈ పరిశ్రమ ఆదాయం 28–30 శాతం మేర క్షీణించి 12.50 బిలియన్ డాలర్లకు పరిమితం కావొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం ఏడాది ఈ రంగం ఆదాయం 16 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ పరిశ్రమలో ఇప్పటికే తక్కువ మార్జిన్లు ఉన్నాయని.. అధిక టారిఫ్‌లు మరింత దెబ్బతీయనున్నాయని హెచ్చరించింది. భారతీయ పాలిష్డ్ డైమాండ్ పరిశ్రమ ఆదాయంలో 80 శాతం ఎగుమతుల నుంచే వస్తోందని.. అందులోనూ అమెరికా కీలక మార్కెట్‌గా ఉందని తెలిపింది.

### బంగ్లాదేశ్‌తోనూ పోటీ పడలేము : ఎఇపిసి

భారత్‌పై అమెరికా మోపిన అధిక టారిఫ్‌ల వల్ల బంగ్లాదేశ్, వియత్నాం లాంటి చిన్న దేశల ఉత్పత్తులతో పోటీ పడలేని పరిస్థితి నెలకొందనిపారిశ్రామిక వేత్తల సంఘం ఎఇపిసి ఆందోళన వ్యక్తం చేసింది. తమ క్లయింట్లు ఇతర దేశాల వైపు మొగ్గ చూపుతున్నారని, ఈ పరిస్థితి చిన్న తరహా వ్యాపారాలకు ఉపాధి నష్టాలు, ఫ్యాక్టరీ మూసివేతలు, ఆర్థిక సంక్షోభానికి దారితీయవచ్చని ఎఇపిసి హెచ్చరించింది.

### 6 శాతం దిగువకు జిడిపి.. : నొమురా

యుఎస్ చర్యలతో భారత జిడిపి అంచనాలు మించి పడిపోనుందని ఆర్థిక సంస్థలు హెచ్చరిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ జిడిపి ఏకంగా 5.8 శాతానికే పరిమితం కావొచ్చని జపాన్‌కు చెందిన ఫైనాన్సీయల్ సంస్థ నొమురా విశ్లేషించింది.ఇంతక్రితం ఈ అంచనా 6.2 శాతంగా ఉంది. ఆర్‌బిఐ ఏకంగా 6.5 శాతం వృద్ధిని అంచనా వేసింది. దీంతో పోల్చితే నొమురా అంచనాలు తీవ్ర ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయి.

### ఉద్యోగాలపై ప్రభావం ఇలా

అధిక టారిఫ్‌లు ఇలాగే కొనసాగితే లక్షలాది ఉద్యోగాలు ఊడిపోవచ్చని వివిధ ఏజెన్సీలు అంచనా వేశాయి. ఒక్క టెక్స్‌టైల్ రంగంలోనే లక్ష నుంచి 1.50 లక్షల ఉద్యోగాలు పోవచ్చని విశ్లేషిస్తున్నాయి. అదే జరిగితే ఆయా కుటుంబాలపై పరోక్షంగా ఆధారపడిన ఇతర రంగాలు తీవ్ర ప్రభావితం కానున్నాయి.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

# భారత్‌లో టెస్లాకు నిరాశ..!




న్యూఢిల్లీ :

అమెరికాకు చెందిన టెస్లా కంపెనీ భారత్‌లో ఆశించిన మేర ఆర్డర్లను పొందలేకపోయిందని సమాచారం. ఎలన్ మస్క్ ఆధ్వర్యంలోని ఈ కంపెనీకి ఇప్పటి వరకు 600 ఆర్డర్లు మాత్రమే వచ్చాయని రిపోర్టులు వస్తోన్నాయి. భారత్‌లో ఈ ఏడాది జులై మధ్యలో టెస్లా మోడల్ వై కార్‌ను 70,000 డాలర్లు (దాదాపు రూ.59 లక్షలు)కు విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనికి 600 కంటే కొంచెం ఎక్కువ ఆర్డర్లు మాత్రమే వచ్చాయని బ్లూమ్‌బెర్గ్ న్యూస్ రిపోర్ట్ చేసింది. ఇది కంపెనీ అంచనాల కంటే చాలా తక్కువ. ఈ సంవత్సరం 350–500 కార్లను షిప్ చేయాలని భావిస్తోంది. మొదటి బ్యాచ్ యూనిట్లు షాంగై నుంచి ఈ నెలలో ప్రారంభంలో రానున్నాయని తెలుస్తోంది. డెలివరీలు ముంబయి, ఢిల్లీ, పూణే, గురుగ్రామ్ నగరాలకు మాత్రమే పరిమితం చేసింది.

# బంధన్ ఎంఎఫ్ నుంచి కొత్త ఫండ్

హైదరాబాద్ : బంధన్ మ్యూచువల్ ఫండ్ తొలిసారి సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్ అయినటువంటి బంధన్ బిఎస్ఇ ఇండియా సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ఈ ఓపెన్ ఎండెడ్ స్కీమ్ బిఎస్ఇ 500 ఇండెక్స్‌లోని 21 రంగాల్లోని అగ్రశ్రేణీ మూడేసి చొప్పున కంపెనీలపై దృష్టితో పని చేస్తుందని పేర్కొంది. ఈ కొత్త ఫండ్ సెప్టెంబర్ 3 నుండి 17 వరకు తెరిచి ఉంటుందని వెల్లడించింది.

అన్వేషనేత్రం

# ఆయిల్ పామ్ తోటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వ సహకారం అందిస్తుంది

## జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య




సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :10 ( అన్వేషనేత్రం ): ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసే రైతులకు ప్రభుత్వం ద్వారా అన్ని రకాల వసతులు, రాయితీలు కల్పిస్తామని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి తీగల నాగయ్య అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆయిల్ ఫామ్ రైతు సంఘం ప్రతినిధులు,ఆయిల్ ఫెడ్ అధికారులు, ఉద్యాన శా అధికారులు, డ్రిప్ కంపెనీ సిబ్బంది తో సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఇటీవల కాలంలో సూర్యాపేట జిల్లాలో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేస్తున్న రైతులతో సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు వారి అభ్యర్థన మేరకు అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగు చేసే రైతులు పలు డిమాండ్ లను జిల్లా ఉద్యాన అధికారి కి విన్నవించారు. రైతుల డిమాండ్లను పై అధికారులకు తెలియపరిచి వాటిని పరిష్కరించెందుకు కృషి చేస్తామన్నారు. ఎఫ్ ఎఫ్ బి పేమెంట్ విషయంలో ఏ మాత్రం ఆలస్యం జరగకుండా సంబంధిత అధికారుల చొరవతో వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చూస్తామన్నారు.. జిల్లా లో ఉన్న ఆయిల్ ఫామ్ సిబ్బంది కొరతను త్వరలో తీర్చి రైతులకు సూచనలు సలహాలు అందేలా సమన వయంతో పనిచేస్తామన్నారు. ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని పెద్ద మొత్తంలో రైతులు ఆయిల్ ఫామ్ చేసే సాగు చేసే విదంగా రైతు సంఘం నాయకులు తమ వంతుగా కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన సాంకేతిక అధికారి ముత్తినేని మహేష్, ఉద్యాన అధికారులు కట్ట స్వాతి, పి అనిత, ఎల్ ప్రదీప్తి, వి ప్రమిత, ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ అలీమ్, ఎం ఐ ఇంజనీర్ నరేష్,ఆయిల్ పామ్ రైతు సంఘం నాయకులు మన్నెం సదా శివారెడ్డి, బ్రహ్మ రెడ్డి, తూముల ఇంద్ర సేనా రావు, మల్లెల నాగి రెడ్డి, మహానంద రెడ్డి, బాబురావు, వెంకటేశ్వర్ రెడ్డి తో, ఉద్యాన విస్తరణ అధికారులు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ లు, డ్రిప్ కంపెనీ అధికారులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు ఘన నివాళు లు:ప్రజా గాయని వేముల పుష్ప






**నకిరేకల్, అన్వేషనేత్రం :**

నకిరేకల్ నియోజకవర్గం చాకలి ఐలమ్మ వర్ధంతిలో పాల్గొన్న వేముల పుష్పక్క చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రామన్నపేట పట్టణంలోని మెయిన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ప్రజా గాయని, ఉద్దీపన ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క.ఈ సందర్భంగా పుష్పక్క మాట్లాడుతూ...తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడి, భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా గళమెత్తిన వీరనారి చాకలి ఐలమ్మ ని కొనియాడారు.పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని,ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా ఎస్పీ నరసింహ





సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 10 ( అన్వేషనేత్రం): పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యం, పోరాట పటిమ తరతరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ అప్పట్లోని అణచివేత, భూస్వామ్య వ్యవస్థకు ఎదురొడ్డి నిలిచిన ఐలమ్మ చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ఆ స్ఫూర్తితో సమాజ పురోగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా ప్రజలు ఎల్లప్పుడూ చైతన్యవంతంగా ఉంటారని, జిల్లాలోని ప్రతి ఒక్కరి సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మరియు అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని అధికారులు తెలిపారు. కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో జిల్లా ప్రజలు ఉన్నత స్థాయికి ఎదగాలని, చాకలి ఐలమ్మ వంటి మహానాయకుల చరిత్రను నేటి తరానికి అందిస్తూ, యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల సాధనకు అందరూ కలసికట్టుగా ముందుకు సాగాలని, సమాజంలో అవసరమైన వారికి సేవలు అందిస్తూ, జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం – ఎస్పీ నరసింహ

తెలంగాణ సాయుధ పోరాట యోధారణి, వీరవనిత చాకలి ఐలమ్మ చూపిన తెగువ, పోరాట స్ఫూర్తి నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. చరిత్రను చదువుకోవడమంటే గతాన్ని నెమరువేసుకోవడమే కాకుండా, నాటి స్ఫూర్తితో మార్గదర్శకంగా ముందుకు సాగడమేనని అన్నారు. 1895లో జన్మించిన ఐలమ్మ, నాటి సామాజిక, ఆర్థిక అణచివేత పరిస్థితులను ఎలాంటి చదువు, విజ్ఞానం లేకపోయినా తన గుండె ధైర్యంతో ఎదుర్కొన్నారని కొనియాడారు. విస్నూరు దేశ్‌ముఖ్ దౌర్జన్యాలకు, దొరల గడీల అన్యాయాలకు ఎదురొడ్డి 40 ఎకరాల కౌలు భూమి కోసం పోరాటం సాగించి, తన కుటుంబాన్నే కాకుండా సమాజాన్ని రక్షించుకోవడానికి ముందడుగు వేశారని గుర్తుచేశారు. మహిళల భద్రత, చైతన్యమే ప్రాధాన్యం ప్రస్తుత ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధమైన పాలనలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అన్యాయాలను శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ప్రతి పాఠశాల, కళాశాలలో మహిళా భద్రత, చైతన్యంపై అవగాహన కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ఐలమ్మ చూపిన ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకుని, మహిళలను కేవలం ఇంటికే పరిమితం చేయకుండా అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని, సమాజంలో చైతన్యం తీసుకురావాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరి సింగ్ విఆర్ఓ ప్రేమ్ రాజ్ బీసీ వెల్ఫేర్ అధికారి విశాల్ నాయకులు డాక్టర్ .ఊరా రామ్మూర్తి యాదవ్ భోమ్మగాని శ్రీనివాస్, బంటు కృష్ణ, చింతలపాటి చిన్న శ్రీరాములు,మట్టిపల్లి సైదులు, పోతుగంటి వీరాచారి, చల్లమల నరసింహ తల్లమల్ల హసెన్, ధున్నా శ్యామ్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.1

# గుప్త నిధుల కొరకు అక్రమ తవ్వకాల కోసం ప్రయత్నం 8 మంది అరెస్ట్ సిఐ రాజశేఖర్




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 10 ( అన్వేషనేత్రం ):**

చివ్వెంల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉండ్రుగొండ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పురాతన ఆలయాల పరిసర ప్రాంతాల్లో గుప్త నిధుల కోసం అక్రమంగా తవ్వకాలు చేస్తున్న 10 మందిని గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే చివ్వెంల పోలీస్ వారు వెళ్ళి 06.09.2026 తెల్లవారుజామున సుమారు 04:00 గంటలకు కేశరాజు కుంట కట్ట వద్ద అనుమానాస్పదంగా తవ్వకాలు చేస్తున్న వ్యక్తులను గుర్తించారు. వారి వద్ద నుంచి గుప్త నిధుల కోసం వాడుతున్న మెటల్ డిటెక్టర్, స్కానర్, లొకేటర్ తదితర పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ఉండ్రుగొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ఛైర్మన్ చకిలం కృష్ణ కుమార్ ఫిర్యాదు మేరకు చివ్వెంల ఎస్సై వి . మహేశ్వర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సూర్యాపేట రూరల్ సీఐ జి. రాజశేఖర్ ఆధ్వర్యంలో చివ్వెంల ఎస్సై వి. మహేశ్వర్ 08 మంది నిందితులను అదుపులోకి తీసుకుని గురువారం అరెస్ట్ చేయటం జరిగినది నిందితుల వివరాలు పరిశీలించగా
పచ్చిపాల మధు, యల్లాల శ్రీకాంత్, భూతరాజు శివ, నకిరేకంటి గోపి, చర్లపల్లి ప్రణయ్ కుమార్, రాపాని తిరుపయ్య, కడారి సైదులు, భూక్యా తులశ్య వీరు నుండి
స్వాదీన పరుచుకున్న వస్తువులు
1. మెటల్ డిటెక్టర్, 2. స్కానర్, 3. లొకేటర్ 4. 6 సెల్ ఫోన్ లు ఒక టాబ్ 5. ఒక డ్యూయట్ స్కూటీ – ప్రజలు గుప్త నిధుల పేరుతో జరిగే మోసాలను నమ్మవద్దని, ఇలాంటి కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

# బీఆర్ఎస్ అంటేనే అబద్ధాల పార్టీ - ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఫైర్




**హైద్రాబాద్,అన్వేషనేత్రం:**

అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మీడియాతో మాట్లాడిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ, ఆ పార్టీకి ఆల్ ఇండియా అబద్ధాల నాయకుడు కేటీఆర్ అని తీవ్రంగా విమర్శించారు.అమెరికా నుంచి వచ్చిన ఆల్ ఇండియా లీడర్ కేటీఆర్, మీడియాలో వచ్చిన వార్తలను, బయటకు వచ్చిన ఆధారాలను కూడా ఆర్టిఫిషియల్ ఫోటోలు, మార్ఫింగ్ ఫోటోలు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.కేటీఆర్, హరీష్ రావులకు అసెంబ్లీ రూల్స్ తెలియవా? తెలిసి కూడా పోలీసులపై దాడికి పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.22– ఏ భూముల అంశంపై చర్చ జరుగుతున్న సమయంలో చర్చలో పాల్గొనకుండా ఎందుకు పారిపోయారని కేటీఆర్ ను ప్రశ్నించారు. గత పదేళ్ల పాలనలో భూముల వ్యవహారాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని, కేటీఆర్, ఆయన బంధువులు భూములను దోచుకున్నారని ఆరోపించారు. లాజిస్టిక్స్ పార్క్ పేరుతో వందల ఎకరాలను మింగేశారని అన్నారు.గత పదేళ్లు మీరు చేసింది భూ దోపిడీ, విధ్వంసం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూ కుంభకోణాలపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచుతామని స్పష్టం చేశారు.మీది భూ దోపిడీ, విధ్వంసం.. మాది ప్రజా సంక్షేమం, అభివృద్ధి అని అన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎంఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా వల్లపట్ల కృష్ణ నియామకం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 ( అన్వేషనేత్రం):**

తెలంగాణ మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గా వల్లపట్ల కృష్ణ నియామకం అయ్యారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన కృష్ణ 1997లో కుసుమవారిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులుగా, 2016 లో ఎం ఈ ఎఫ్ డివిజన్ కార్యదర్శిగా, 2017 లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, 2020 లో జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 2024 నుండి ఇప్పటి వరకు సంఘ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతూ వచ్చారు.ఈ క్రమంలో కృష్ణ సేవలను గుర్తించిన ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు,జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ, ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకత్వం సంయుక్తంగా వల్లపట్ల కృష్ణని రాష్ట్ర ఉద్యోగుల వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గా ఇటీవలే నియమించినట్లు కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కృష్ణకి పలువురు ఉద్యోగులు, స్నేహితులు,పట్టణ వాసులు శుభాకాంక్షలు తెలిపారు.



# రూ.30 కోట్లతో హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు అభివృద్ధి

## ఉమ్మడి నాచారం డివిజన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్

**హైదరాబాద్ ,అన్వేషనేత్రం:**

హెచ్ఎంటి పెద్ద చెరువును రూ.30 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్టుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ గారు తెలిపారు.హెచ్ఎంటి చెరువును రూ.30 కోట్లతో పూర్తి స్థాయిలో సుందరీకరణ చేస్తున్నట్లుగా చెప్పారు.హెచ్ఎంటి చెరువును గురువారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గారు ఉమ్మడి నాచారం కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు.చెరువుని అభివృద్ధి, సుందరీకరణ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ గారు సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా రంగనాథ్ ని నాచారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు ఉప్పల్ నియోజకవర్గం లోని చెరువు లను 150 కోట్లతో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి కి,ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తున్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మహేష్ యాదవ్ కి,కృష్ణ రెడ్డి ,రామ్ రెడ్డి ,అశ్వద్ధామ రెడ్డి, మోహన్,రమేష్ గౌడ్,మెతుకు శ్రీనివాస్ రెడ్డి,నరేష్,అశోక్,కృష్ణ యాదవ్,రాకేష్
తదితరులు పాల్గొన్నారు.








అన్వేషనేత్రం
తెలుగు దినపత్రిక




భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఆమెకు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలిచిన ఐలమ్మ.. ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీకగా నిలిచారు. సెప్టెంబర్ 10 ఆమె వర్ధంతి. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ స్మృతులను గౌరవిస్తూ, నాటి ఉద్యమంలో ఆమె చూపిన ధైర్యం నేటికీ ఎందరికో స్ఫూర్తిదాయకం.

# ఫ్లైఓవర్ ప్రాంతాన్ని సందర్శించిన చైర్మన్ చిలుకూరు సుధా బాలు



హైద్రాబాద్,అన్వేషనేత్రం:

మిర్యాలగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ సాగర్ రోడ్ బైపాస్ ఫ్లైఓవర్ ప్రాంతాన్ని సందర్శించారు. ఫ్లైఓవర్ పరిసరాలను మరింత ఆహ్లాదకరంగా,పచ్చదనంతో నింపడంతో పాటు,అందుబాటులో ఉన్న స్థలాన్ని పార్క్‌గా అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగకరంగా మార్చేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్,వార్డు అధికారులు, వార్డు కౌన్సిలర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన విలేఖరికి టీయూడబ్ల్యూజే నేతల పరామర్శ



నల్లగొండ, సెప్టెంబర్ 10(అన్వేషనేత్రం )

:రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నిడమనూరు మండలం ప్రజాజ్యోతి విలేఖరి వెంకట్‌రెడ్డిని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. వెంకట్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ మహిళా శక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీక --- వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి నేడు..తెలంగాణ సాయుధ పోరాటంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా, వారి పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాము..
అన్యాయానికి, దోపిడీకి, పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆమె చూపిన తెగువ, ధైర్యం, ఆత్మగౌరవ పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం..వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం..?
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్




# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం

వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పిస్తున్నాం

పనికిర కృష్ణ బహుజన

హైదరాబాద్,అన్వేషనేత్రం:

తెలంగాణ సాయుధ పోరాట యోధారణి, వీరవనిత చాకలి ఐలమ్మ చూపిన తెగువ, పోరాట స్ఫూర్తి నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమని జై భీమ్ ఆర్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పనికర కృష్ణ బహుజన అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.చదువుకోవడమంటే గతాన్ని నెమరువేసుకోవడమే కాకుండా, నాటి స్ఫూర్తితో మార్గదర్శకంగా ముందుకు సాగడమేనని ఐలమ్మ, నాటి సామాజిక, ఆర్థిక అణచివేత పరిస్థితులను ఎలాంటి చదువు, విజ్ఞానం లేకపోయినా తన గుండె ధైర్యంతో ఎదుర్కొన్నారని ఆయన కొనియాడారు. విస్నూరు దేశ్‌ముఖ్ దౌర్జన్యాలకు, దొరల గడీల అన్యాయాలకు ఎదురొడ్డి 40 ఎకరాల కౌలు భూమి కోసం పోరాటం సాగించి, తన కుటుంబాన్నే కాకుండా సమాజాన్ని రక్షించుకోవడానికి ముందడుగు వేశారని ఆయన గుర్తుచేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అన్యాయాలను శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి పాఠశాల, కళాశాలలో మహిళాల భద్రత, చైతన్యంపై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.ఐలమ్మ చూపిన ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి మహిళలు కేవలం ఇంటికే పరిమితం చేయకుండా అన్ని రంగాల్లో రాణించాలని సమాజంలో చైతన్యం తీసుకురావాలని ఈ సందర్భంగా పనికర కృష్ణ బహుజన కోరారు.

# దళిత స్పీకర్ కు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి






హైద్రాబాద్,అన్వేషనేత్రం:

ఎమ్మార్పీ జాతీయ నాయకత్వానికి రాష్ట్ర నాయకత్వానికి అన్ని జిల్లాల అధ్యక్షులు నియోజకవర్గాల ఇంచార్జీలకు మండల అధ్యక్షులు, మహిళా విభాగం, యువజన విభాగం నాయకులకు.విషయం: బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించుట గురించి.08-09-2026 న ఎర్రవెల్లి ఫామ్ హౌస్ వద్ద దళిత సంఘాలు నిరసన తెలిపిన ప్రదేశంలో మహిళా నాయకులు పాలు, పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేయడం అనేది యావత్ దళిత జాతిని అవమానించడమే. ఇది మనువాద, అంటరానితనాన్ని తలపించే నీచమైన చర్య.దళిత స్పీకర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు చేసినా కెసిఆర్ క్షమాపణ చెప్పలేదు.ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గౌ॥ మేడి పాపయ్య ఆదేశాల మేరకు, రాష్ట్ర కమిటీ కార్యాచరణను ప్రకటిస్తోంది. కార్యాచరణ:1. తేదీ: 10-09-2026 (ఈ రోజు ) మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం 2.స్థలం: ప్రతి జిల్లా కలెక్టరేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద బస్ స్టాండ్ సెంటర్లో.లి3. నినాదాలు:లిదళిత ద్రోహి కెసిఆర్ డౌన్ డౌన్!దళితులను అవమానించిన కెసిఆర్ క్షమాపణ చెప్పాలి! పసుపు నీళ్లతో శుద్ధి మనువాదానికి నిదర్శనం!మీడియా (ప్రింట్ ఒ ఎలక్ట్రానిక్) కు సమాచారం ఇవ్వాలి.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వినతి పత్రం కలెక్టర్ కు ఇవ్వాలి.ఇది మన ఆత్మగౌరవ పోరాటం. ప్రతి మాదిగ బిడ్డ, దళిత బిడ్డ ఈ కార్యక్రమంలో పాల్గొనాలి.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తక్కువ వర్షపాతం నేపథ్యంలో ప్రత్యామ్నాయ నీటి వసతులు

మండపాలకు ఉచిత విద్యుత్తు!

హనుమకొండ,అన్వేషనేత్రం :

వినాయక చవితి, నిమజ్జన వేడుకలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ మినీ హాల్‌లో జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ అధ్యక్షతన నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ప్రత్యామ్నాయ నీటి వసతులు ఒ నిమజ్జన పాండ్లు: ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదైనందున చెరువుల్లో నీటి లభ్యత తక్కువగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ముందస్తుగా నిమజ్జన పాండ్లు ఏర్పాటు చేయాలని, నీటి నిల్వ సౌకర్యాలు పెంచాలని సూచించారు. భారీ విగ్రహాల నిమజ్జనానికి క్రేన్లు, ఇతర పరికరాలను సిద్ధంగా ఉంచాలన్నారు.బంధం చెరువు పూడికతీత -- బతుకమ్మ ఏర్పాట్లు: బంధం చెరువులో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ పనులను కేవలం వినాయక నిమజ్జనానికే కాకుండా, రాబోయే బతుకమ్మ వేడుకలను కూడా దృష్టిలో ఉంచుకుని శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు.మండపాలకు ఉచిత విద్యుత్తు ఒ పారిశుద్ధ్యం: నగరంలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్తు సరఫరా అయ్యేలా చూడాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు వైరింగ్ తనిఖీలు చేపట్టాలని సూచించారు. మండపాల పరిసరాల్లో జీడబ్ల్యూఎంసీ సిబ్బంది నిరంతరం పారిశుద్ధ్య పనులు, చెత్త తొలగింపు, తాగునీటి సౌకర్యం పర్యవేక్షించాలని కోరారు.
శాఖల సమన్వయం ఒ ట్రాఫిక్ మళ్లింపు: పోలీస్, ట్రాఫిక్, మున్సిపల్, విద్యుత్, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రధాన రహదారుల్లో రూట్ మ్యాప్ సిద్ధం చేసుకుని ట్రాఫిక్



మళ్లింపులు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రార్థనా మందిరాలు, పాఠశాలల సమీపంలో శబ్ద కాలుష్యం లేకుండా మైకుల వాడకంపై నిబంధనలు పాటించేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఈవీ శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ అబూబకర్, అదనపు కలెక్టర్ రవి, జీడబ్ల్యూఎంసీ, టౌన్ ప్లానింగ్, పోలీస్, విద్యుత్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షులకు శుభాకాంక్షలు జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య





హైదరాబాద్, అన్వేషనేత్రం:

జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య కు నూతనంగా రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులు అయిన కేదాసి మోహన్ మాదిగకు హైదరాబాద్ ఒక ప్రైవేట్ హోటల్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బోట్ల శంకర్,మోట కొండూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ పాల్గొన్నారు.

# పోచమ్మ మైదాన్ శ్రీ పోచమ్మ ఆలయంలో 'కుడా' చైర్‌పర్సన్ గుండు సుధారాణి ప్రత్యేక పూజలు



అన్వేషనేత్రం,వరంగల్ :

వరంగల్ లోని ప్రసిద్ధ పోచమ్మ మైదాన్ లో ఉన్న శ్రీ పోచమ్మ దేవాలయంలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జీడబ్ల్యూఎంసీ మాజీ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రోజున ఆలయానికి చేరుకున్న గుండు సుధారాణి గారికి ఆలయ అర్చకులు, నిర్వాహకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం సుధారాణి ప్రత్యేక అర్చనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలందరి శ్రేయస్సుకై ప్రార్థన: ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలతో పాటు ఓరుగల్లు ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ నిరుపేదలపై ఉండాలని పూజలు చేసినట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో సందడి: పూజా కార్యక్రమాల్లో భాగంగా అమ్మవారికి నివేదనలు అర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కుడా అధికారులు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించిన ప్రముఖులు

తెలంగాణ సమాజానికి ఐలమ్మ పోరాట పటిమ ఆదర్శనీయం

కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి

అన్వేషనేత్రం, హైదరాబాద్ :

వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని న్యూ శాయంపేట జంక్షన్‌లోని ఆమె విగ్రహానికి కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జీడబ్ల్యూఎంసీ మాజీ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్, డాక్టర్ సత్య శారదలతో కలిసి ఆమె ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం నాయకులు, అధికారులు చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో చూపిన ధైర్యసాహసాలను, ఆమె త్యాగనిరతిని స్మరించుకున్నారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఐలమ్మ జరిపిన పోరాటం నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. పాల్గొన్న అధికారులు, నాయకులు: ఈ నివాళి కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు ఎన్. రవి, వై.వి. గణేష్, ఎల్. కిషోర్ కుమార్, వరంగల్ ఆర్డీవో సుమ, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.మున్సిపల్, బీసీ సంక్షేమ శాఖల సిబ్బంది: బీసీ సంక్షేమ శాఖ అధికారులు పుష్పలత, లక్ష్మణ్, మత్స్య శాఖ అధికారి శ్రీపతి, డాక్టర్ మధుచందర్, మాజీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, మాజీ కార్పొరేటర్ చీకటి ఆనంద్, మున్సిపల్, కుడా మరియు ఇతర శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కొత్త బాధ్యత.. కొండాపూర్‌లో మహిళా కాంగ్రెస్‌కు కొత్త జోష్

## వీరనారి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

టీపీసీసీ ఎస్సి సెల్ రాష్ట్ర వైస్-చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను



అన్వేషనేత్రం,పరకాల :

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తి దాయకమని టీపీసీసీ ఎస్సి సెల్ రాష్ట్ర వైస్-చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను పేర్కొన్నారు. గురువారం పరకాల పట్టణంలోని అమరదామంలో స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్. మడికొండ శ్రీను మాట్లాడుతూ తెలంగాణ విముక్తి ఉద్యమంలో నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం సాగిన పోరులో కీలక భూమిక పోషించారన్నారు.తెలంగాణ వీరనారి ఉద్యమమే ఊపిరిగా, పేదల అభివృద్ధే ధ్యేయంగా, వెట్టిచాకిరి విముక్తిని పారద్రోలి, భూమి కోసం,భుక్తి కోసం పోరాడిన ధీశాలి మన చాకలి ఐలమ్మ అన్నారు.చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలే కాదు ఆమె ఆశయాల సాధనకు నేటి యువత అడుగులు వేయాలనీ ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు నేరెళ్ల పరశురామ్, నడిగొట్టి శంకర్, మీడిదొడ్డి నరేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మంద నాగరాజు, నాయకులు మలక్పేట మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, బొచ్చు రవి, మంద వెంకటేష్, బొజ్జం సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



హైదరాబాద్, అన్వేషనేత్రం:

తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడి, పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి చిరస్మరణీయం.తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఈ కార్యక్రమంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమన్న,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల సోమన్న,నాయకులు బొమ్మన బోయిన కుమార్,రమేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులను అవమానించిన వారిపై ఎస్సీ/ఎస్టీ (అట్రాసిటీస్) చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలి .. హెచ్.ఆర్. మోహన్ డిమాండ్

అన్వేషనేత్రం,నాచారం :

ఎర్రవల్లి ఫామ్‌హౌస్ సమీపంలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపిన దళితులు నడిచిన రహదారిని పసుపు నీటితో శుద్ధి చేశారనే ఘటన దళిత సమాజాన్ని తీవ్రంగా అవమానించేదిగా ఉందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ తీవ్రంగా ఖండించారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు అందజేసి, ఈ అమానుష ఘటనకు బాధ్యులపై ఎస్సీ/ఎస్టీ (అట్రాసిటీస్) చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం నిర్ణయించింది. ఆ ఆదేశాల మేరకు ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి, సహాయ సహకారాలతో హెచ్.ఆర్. మోహన్ నాచారం పోలీస్ స్టేషన్‌లో డీసీపీ కి అధికారికంగా ఫిర్యాదు సమర్పించారు.ఈ సందర్భంగా హెచ్.ఆర్. మోహన్ మాట్లాడుతూ, 80 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో కూడా దళితులపై అంటరానితనం ప్రదర్శించడం అత్యంత సిగ్గుచేటు, రాజ్యాంగానికి అవమానం అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, సమాన హక్కులు కల్పించినప్పటికీ, మనువాద భావజాలంతో కొందరు ఇప్పటికీ దళితులపై వివక్ష చూపడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపిన దళితులు నడిచిన రహదారిని శుద్ధి చేయడం అనేది దళిత సమాజాన్ని కించపరిచే చర్యగా పేర్కొంటూ, ఇలాంటి కులవివక్షకు



పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టి శిక్షించాలని డిమాండ్ చేశారు. సమాజంలో కులవివక్ష, అంటరానితనానికి ఎలాంటి స్థానం లేదని, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షులు నూతనకంటి రాజు, మహేష్ యాదవ్, శ్రీకాంత్ గౌడ్, జి. కృష్ణారెడ్డి, అశ్వద్ధామ రెడ్డి రాజశేఖర్, బాలరాజ్ జూపల్లి రాజేష్ నందులాల్ షాహిద్ సమీ, మునీర్, యూసుఫ్, ఫసిద్దీన్, శంకర్ గౌడ్తో పాటు కాంగ్రెస్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.చివరగా హెచ్.ఆర్. మోహన్ మాట్లాడుతూ, దళితులను అవమానించే, అంటరానితనాన్ని ప్రోత్సహించే మనువాద ధోరణులను ప్రజాస్వామ్యబద్ధంగా సమాజం తిరస్కరించాలని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

### మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కందుకూరి అనుష కృష్ణ నియామకం

### మహిళా శక్తిని ఏకతాటిపైకి తెచ్చే లక్ష్యం.. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కార్యాచరణ

### నాయకత్వంపై నమ్మకం ఉంచిన కాంగ్రెస్ అధిష్ఠానం.. శ్రేణుల్లో ఉత్సాహం

### మహిళా సాధికారత, యువత అభివృద్ధి, పేద--బలహీన వర్గాల సంక్షేమమే ప్రాధాన్యం

### మన ఐక్యతే మన బలం.. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక" -- అనుష కృష్ణ

### కొత్త బాధ్యతతో మరింత ప్రజాసేవకు సిద్ధం

అన్వేషనేత్రం,సంగారెడ్డి :

కొండాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహం నెలకొంది. కొండాపూర్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కందుకూరి అనుష కృష్ణ నియమితులు కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీపై నమ్మకంతో, కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ మహిళా నాయకత్వాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో ఆమెకు ఈ కీలక బాధ్యత అప్పగించడం పట్ల నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశాయి.

ఈ సందర్భంగా అనుష కృష్ణకు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతతో కొండాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో మహిళా కాంగ్రెస్ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసి, మహిళలను పార్టీతో అనుసంధానం చేయడంలో ఆమె కీలకంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు.

మహిళా శక్తిని ఏకతాటిపైకి తెచ్చే కార్యాచరణ

కొండాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. గ్రామస్థాయిలో మహిళా కార్యకర్తలను సమన్వయం చేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు కొత్త మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించాలని ఆకాంక్షించారు.

మహిళల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మహిళలకు అందాల్సిన సంక్షేమ పథకాలు, హక్కులు, అవకాశాలపై అవగాహన కల్పించే దిశగా కార్యాచరణ ఉండాలని సూచించారు.

మహిళా సాధికారతే ప్రధాన లక్ష్యం

మహిళల విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత, మహిళా సాధికారత వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నాయి.




మహిళలు రాజకీయాల్లో మరింత చురుకైన పాత్ర పోషించేలా ప్రోత్సహిస్తూ, గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయడంలో అనుష కృష్ణ తనదైన పాత్ర పోషించాలని నాయకులు ఆకాంక్షించారు.

గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్‌కు మరింత బలం

కొత్త బాధ్యతతో కొండాపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతి గ్రామంలో మహిళా కార్యకర్తలతో నిరంతర సమన్వయం, పార్టీ కార్యక్రమాల విస్తరణ, ప్రజా సమస్యలపై స్పందన, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మహిళా కాంగ్రెస్‌ను కేవలం పార్టీ కార్యక్రమాలకే పరిమితం చేయకుండా ప్రజల సమస్యల పరిష్కారానికి ఒక బలమైన వేదికగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

నాయకత్వంపై విశ్వాసం.. బాధ్యతపై నిబద్ధత

అనుష కృష్ణకు అప్పగించిన బాధ్యత ఆమెపై పార్టీ నాయకత్వం ఉంచిన విశ్వాసానికి ప్రతీకగా కాంగ్రెస్ శ్రేణులు అభివర్ణించాయి. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ, మహిళలను పెద్ద సంఖ్యలో పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు.గ్రామస్థాయి కార్యకర్త నుంచి ప్రతి మహిళా నాయకురాలి వరకు అందరినీ కలుపుకొని ముందుకు సాగితే కొండాపూర్ మండలంలో మహిళా కాంగ్రెస్ మరింత బలమైన శక్తిగా ఎదుగుతుందని నాయకులు పేర్కొన్నారు.

నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన అనుష కృష్ణ

తనపై విశ్వాసం ఉంచి కొండాపూర్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యత అప్పగించిన పార్టీ నాయకత్వానికి కందుకూరి అనుష కృష్ణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ నిర్మల,మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి పటేల్,ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు,మండల అధ్యక్షులు మల్లారెడ్డి పటేల్,అలాగే కాంగ్రెస్ కుటుంబ సభ్యులు,నాయకులు, కార్యకర్తలందరికీ ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు."నాపై ఉంచిన నమ్మకం నాకు గౌరవంతో పాటు మరింత బాధ్యతను కల్పించింది. ఈ బాధ్యతను పదవిగా కాకుండా ప్రజాసేవకు లభించిన అవకాశంగా భావిస్తున్నాను. మహిళా సాధికారత, యువత అభివృద్ధి, పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తాను. ప్రతి కార్యకర్తకు అండగా, ప్రతి మహిళకు సహకారంగా ఉంటూ ప్రజల మధ్య నిరంతరం పనిచేస్తాను" అని అనుష కృష్ణ తెలిపారు.

మన ఐక్యతే మన బలం.. కార్యకర్తలే మన వెన్నెముక

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని అనుష కృష్ణ పేర్కొన్నారు."మన ఐక్యతే మన బలం.. మన కార్యకర్తలే మన పార్టీకి వెన్నెముక. ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ, ప్రతి మహిళను కాంగ్రెస్ కుటుంబంతో అనుసంధానం చేస్తూ ముందుకు సాగుతాను" అని ఆమె అన్నారు.

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం సంబంధిత నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.

"కొత్త బాధ్యత -- మరింత సేవ.. మహిళల కోసం మరింత కృషి"

కొండాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడం, మహిళా కార్యకర్తలకు అండగా నిలవడం, యువతను పార్టీ కార్యక్రమాలతో అనుసంధానం చేయడం, పేదలు మరియు బలహీన వర్గాల సమస్యలపై స్పందించడం తన ప్రాధాన్య అంశాలని అనుష కృష్ణ స్పష్టం చేశారు."పదవి వచ్చినందుకు కాదు.. ప్రజలకు మరింత చేరువై సేవ చేసే అవకాశం లభించినందుకు ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వం, కార్యకర్తల సహకారంతో కొండాపూర్ మండలంలో మహిళా కాంగ్రెస్‌ను మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను" అని ఆమె పేర్కొన్నారు.అనుష కృష్ణకు కొత్త బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ శ్రేణులు మరోసారి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన దళిత నాయకులు

జనగాం,అన్వేషనేత్రం :



జనగామ నియోజకవర్గ కేంద్రంలో కొన్ని దళత సమస్యలపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు పల్ల రాజేశ్వర్ రెడ్డి ని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించడం జరిగింది సానుకూలంగా స్పందించారు.స్థానిక ఎమ్మెల్యే ని కలిసి వారిలో ఎమ్మెస్పి జనగామ జిల్లా మాజీ అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ, జిల్లా మాజీ అధికార ప్రతినిధి సందెన రవిందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి...బోడ సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ జిల్లా ఇంచార్జీ తదితరు లు ఉన్నారు.

## గణపతి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి కి ఆహ్వానం

హైద్రాబాద్,అన్వేషనేత్రం:

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించిన దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు,ఎమ్మెల్యే శ్రీగణేష్, సికింద్రాబాద్ శ్రీ గణేష్ దేవాలయ కమిటీ, అర్చకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ,మేడిపల్లి సత్యం, డాక్టర్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



## మధు యాష్కీ గౌడ్ కు శుభాకాంక్షలు వెల్లువ: సీఎం రేవంత్ రెడ్డి

హైద్రాబాద్,అన్వేషనేత్రం:

అసెంబ్లీ కమిటీ హాల్ లో ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్ పర్సన్ గా నియమితులైన మధు యాష్కీ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.మధు యాష్కీ గౌడ్ కు



శుభాకాంక్షలు తెలిపిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు ఉన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## ఆట



# క్రికెట్ పిచ్ పై భారత్ జపాన్ ఫ్రెండ్ షిప్..

భారత్, జపాన్ దేశాల మధ్య 75 సంవత్సరాల ద్వైపాక్షిక దౌత్య సంబంధాల వేడుకలను పురస్కరించుకుని ఇరు దేశాల పురుషుల జట్లు ప్రత్యేక అంతర్జాతీయ టీ20 మ్యాచ్ లో పాల్గొననున్నాయి. ఈ మ్యాచ్ కోసం 'సుజుకి కప్' ను నిర్వహించనున్నట్లు జపాన్ క్రికెట్ అసోసియేషన్ (జేసీఏ), భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సంయుక్తంగా అధికారిక ప్రకటన చేశాయి. జపాన్‌లోని తోచిగి ప్రిఫెక్చర్‌లో ఉన్న సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా సెప్టెంబర్ 22న ఈ చారిత్రాత్మక పోరును నిర్వహించనున్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జపాన్ ప్రధాని సనాయ్ తకైచిల మధ్య జరిగిన ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో కుదిరిన ఒప్పందం మేరకు 'స్పోర్ట్ 75' పేరుతో ఈ క్రీడా సంబంధాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 2036 ఒలింపిక్స్, పారాలింపిక్స్ ఆతిథ్య హక్కుల కోసం ఇండియా చేస్తున్న ప్రయత్నాలకు కూడా ఈ భాగస్వామ్యం ఊతమివ్వనుంది. ఆ సమయంలో జపాన్ వేదికగా జరిగే ఏషియన్ గేమ్స్ లో పాల్గొనే భారత పురుషుల జట్టులోని స్టార్ క్రికెటర్లు వైభవ్ సూర్యవంశీ, శ్రేయస్ అయ్యర్ వంటి ఆటగాళ్లు ఈ చారిత్రక మ్యాచ్ లో బరిలోకి ఆడనున్నారు. ఈ విశేష సందర్భంపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పందిస్తూ, "ఈ అరుదైన మ్యాచ్ లో భాగస్వామి కావడం బీసీసీఐకి ఎంతో సంతోషాన్నిస్తోంది. భారత జట్టు సరికొత్త గడ్డపై అడుగుపెట్టడానికి, జపాన్ తో పాటు తూర్పు ఆసియా ప్రాంతంలో క్రికెట్ ను మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ఇదొక గొప్ప అవకాశం. ఇరు దేశాల మధ్య ఉన్న చిరకాల మైత్రికి ఈ మ్యాచ్ మరింత వన్నె తెస్తుంది. సంప్రదాయ క్రికెట్ దేశాలకు ఆవల కూడా ఆటను విస్తరించడం ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ బోర్డుగా బీసీసీఐ బాధ్యత" అని తెలిపారు. ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ జట్టును జపాన్ హోమ్ గ్రౌండ్‌కు ఆహ్వానించడం తమ అసోసియేషన్‌కు దక్కిన గౌరవమని జపాన్ క్రికెట్ అసోసియేషన్ సీఈవో నవోకి అలెక్స్ మియాజీ పేర్కొన్నాడు. "భారత క్రికెట్ అభిమానుల ఉత్సాహాన్ని స్వాగతించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. జపాన్ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో స్టేడియానికి వచ్చి ఆటను ఆస్వాదించి మా జట్టును ప్రోత్సహించాలి" అని అతడు వ్యాఖ్యానించాడు. ఈ ప్రత్యేక పోరు ద్వారా ఈస్ట్ ఆసియా మార్కెట్ లో క్రికెట్ క్రేజ్ ను పెంచడానికి బీసీసీఐ, జేసీఏ పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నాయని తెలుస్తోంది. రాబోయే కాలంలో జపాన్ లో క్రికెట్ మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు బీసీసీఐ సాంకేతిక సహకారాన్ని కూడా అందించనుంది.

# మహమ్మద్ షమీని ధీటుగా ఎదుర్కొంటాం

## సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ వర్మ వెల్లడి

దులీప్ ట్రోఫీ 2026 ఫైనల్ కోసం అన్ని విధాల సిద్ధమయ్యామని సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ వర్మ తెలిపాడు. మహమ్మద్ షమీని సమర్థవంతంగా ఎదుర్కొంటామని ధీమా వ్యక్తం చేశాడు. ఆదివారం చెన్నై వేదికగా ప్రారంభమయ్యే దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలో ఈస్ట్ జోన్‌తో సౌత్ జోన్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో శనివారం మీడియా సమావేశంలో పాల్గొన్న తిలక్ వర్మ.. సౌత్ జోన్ తరఫున కేఎల్ రాహుల్ ఆడటం లేదని స్పష్టం చేశాడు. దేవదత్ పడిక్కల్‌తో పాటు సిరాజ్ బరిలోకి దిగుతున్నారని చెప్పాడు. 'సీనియర్ పేసర్ మహమ్మద్ షమీని అడ్డుకునేందుకు సిద్ధంగానే ఉన్నాం. ఈ మ్యాచ్ రసవత్తరంగానే ఉండబోతుంది. గత మ్యాచ్‌లో షమీ ఎలా బౌలింగ్ చేశాడో మేం గమనించాం. బ్యాటర్లను ఇబ్బంది పెడుతూ లైన్ అండ్ లెంగ్త్‌తో కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తాడు. అతని బౌలింగ్‌ను ఎదుర్కొని సత్తా చాటుతాం. కేఎల్ రాహుల్ ఈ మ్యాచ్ ఆడటం లేదు.'అని తిలక్ వర్మ తెలిపాడు. 54 ఏళ్ల తర్వాత దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్, ఈస్ట్ జోన్ తలపడుతున్నాయి. ఈ ఇరు జట్లు దులీప్ ట్రోఫీ ఫైనల్లో తలపడటం ఇది రెండోసారి మాత్రం. చివరి సారిగా 1970-71 సీజన్‌లో ముంబైలోని బ్రాబోర్న్ స్టేడియంలో తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో సౌత్ జోన్ 10 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఓవరాల్‌గా సౌత్ జోన్ దులీప్ ట్రోఫీ ఫైనల్ చేరడం ఇది 24వ సారి. ఇప్పటి వరకు సౌత్ జోన్ 13 టైటిళ్లు గెలిచింది. మరోవైపు 13 ఏళ్ల తర్వాత ఫైనల్ చేరిన ఈస్ట్ జోన్.. చివరి సారిగా 2012-13 సీజన్‌లో టైటిల్ పోరుకు అర్హత సాధించింది. ఇప్పటి వరకు 8 సార్లు ఫైనల్ చేరిన ఈస్ట్ జోన్ రెండు టైటిళ్లు మాత్రమే గెలిచింది. ఈ ఫైనల్ మ్యాచ్‌కు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ హాజరుకానున్నాడు. అతని పదవీకాలంపై ఇటీవల పెద్ద చర్చే జరిగింది. అక్టోబర్ 4 వరకు ఉన్నప్పటికీ.. వచ్చే ఏడాది ప్రపంచకప్ వరకు పొడిగించే అవకాశం ఉంది. ఈ విషయంపై చెన్నైలో బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా-అగార్కర్ మధ్య సమావేశం జరగనుంది. ఇటీవల బీసీసీఐ నిర్వహించిన రివ్యూ మీటింగ్‌కు అగార్కర్ హాజరు కాలేదు. వ్యక్తిగత కారణాల వల్ల అతను ఈ మీటింగ్‌కు దూరంగా ఉన్నాడు. ఆసియా గేమ్స్ కోసం నెట్ బౌలర్లను ఎంపిక చేయనున్నారు. మయాంక్ యాదవ్, కార్తిక్ త్యాగితో పాటు మోహ్‌సిన్ ఖాన్‌కు అవకాశం రానుంది.



# ఒక్క పరుగుతో తిలక్ వర్మ సెంచరీ మిస్

దులీప్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో సౌత్ జోన్ కేప్టెన్ తిలక్ వర్మ నిరాశకు గురి చేశాడు. చెన్నైలోని చేపాక్ స్టేడియం వేదికగా ఈస్ట్ జోన్‌తో జరుగుతున్న ఈ మ్యాచ్ లో అద్భుత పోరాటపటిమను ప్రదర్శించాడు. ఒంటరి పోరాటంతో జట్టును ఇబ్బందుల నుంచి గట్టెక్కించినప్పటికీ.. ఒక్క పరుగు దూరంలో సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. 211 బంతులను ఎదుర్కొన్న తిలక్ వర్మ.. 99 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. అతను అవుట్ అయ్యాక సౌత్ జోన్ తొలి ఇన్నింగ్ ఎంతో సేపు కొనసాగలేదు. 336 పరుగులకు ఆలౌట్ అయింది. నాలుగో రోజు మధ్యాహ్నానికే ఈస్ట్ జోన్ తో 394 పరుగులు వెనుకంజలో ఉందీ జట్టు. సౌత్ జోన్ లో ఇద్దరు, ముగ్గరు మినహా మిగిలిన బ్యాటర్లెవరూ పెద్దగా రాణించలేదు. ఓపెనర్ రికి భుయ్ ఒక పరుగుకే అవుట్ అయ్యాడు. నారాయణ్ జగదీశన్- 32, దేవ్ దత్ పడిక్కల్- 62, షేక్ రషీద్- 27, స్మరన్ రవిచంద్రన్- 23, శ్రేయాస్ గోపాల్- 26 పరుగులు చేశారు. చివర్లో చామా వీ మిలింద్ 43 పరుగులతో జట్టును ఆదుకున్నాడు. ఈస్ట్ జోన్ లో ముఖేష్ కుమార్ మూడు వికెట్లతో సత్తా చాటాడు. మహ్మద్ షమీ, ఖురేషీ, శిఖర్ మోహన్ రెండేసి చొప్పున వికెట్లు పడగొట్టారు. తొలి ఇన్నింగ్ లో ఈస్ట్ జోన్ 708 పరుగులకు ఆలౌట్ అయింది. కేప్టెన్ ఇషాన్ కిషన్ 270 పరుగులతో తడాఖా చూపాడు. కుమార్ కుశాగ్ర 101తో చెలరేగాడు. ఈస్ట్ జోన్ కు ధీటుగా బదులివ్వలేకపోయింది సౌత్. తిలక్ వర్మ, దేవ్ దత్ పడిక్కల్, మిలింద్ మాత్రమే ప్రత్యర్థి బౌలర్లను ముప్పతిప్పలు పెట్టారు. ఈ క్రమంలో తిలక్ వర్మ శతకానికి చేరువ అయ్యాడు గానీ దాన్ని అందుకోలేకపోయాడు. 99 పరుగుల వద్ద ఉన్నప్పుడు మహ్మద్ కౌనైన్ ఖురేషీ బౌలింగ్‌లో అతనికే రిటర్న్ క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. ప్రతిష్ఠాత్మక దులీప్ ట్రోఫీ ఫైనల్ లో సెంచరీకి ఒక పరుగు దూరంలో ఇలా దురదృష్టకరంగా అవుట్ కావడం విస్మయానికి గురిచేసింది. దులీప్ ట్రోఫీ ఆరంభం నుండి తిలక్ వర్మ అసాధారణంగా ఆడుతున్నాడు. అత్యుత్తమ ఫామ్‌ను కనబరుస్తోన్నాడు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# 200 కోట్ల క్లబ్‌లో రవితేజ 'ఇరుముడి'

మాస్ మహరాజ్ రవితేజ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. ఈ చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఫలితంగా ఈ చిత్రం రూ.200 కోట్ల వసూళ్లను రాబట్టినట్టు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. అయితే, ఈ చిత్రం ఇంతటి భారీ విజయానికి గల కారణాలను పరిశీలిస్తే, ఎక్కువగా మాస్ యాంగిల్‌లో కనిపించే రవితేజ ఇందులో భిన్నమైన పాత్రలో కనిపించారు. సాధారణ మధ్యతరగతి తండ్రి (త్రినాథ్)గా కనిపించారు. కూతురి ప్రేమకోసం పరితపించే తండ్రిగా భావోద్వేగభరితమైన నటనతో ఆకట్టుకున్నారు. ఆయన అభినయం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగు ప్రజలకు, ముఖ్యంగా అయ్యప్ప స్వామి భక్తులకు బాగా తెలిసిన ఇరుముడి దీక్ష గురించి ఈ సినిమాలో చూపించారు. ఈ అంశం ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. తన ప్రాణమైన కూతురు మణెమ్మ (బేబీ నక్షత్ర) కోసం రవితేజ 41 రోజుల అయ్యప్ప దీక్షను స్వీకరిస్తారు. ఆ దీక్ష ఆయన జీవితాన్ని ఎలా మార్చిందనేది కథలో కీలకమైన అంశం. ఈ రెండు అంశాలకు తోడు సెంటిమెంట్‌తో పాటు ఊహించని మలుపులు, క్లైమాక్స్ ట్విస్ట్ ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేశాయి. ఇది కూడా సినిమా విజయానికి ఓ కారణంగా చెప్పొచ్చు. అలాగే, ఓ తండ్రిగా తన కూతురిపై ప్రేమ చూపించడమే కాదు, సమాజంలో అమ్మాయిలకు జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా హీరో పోరాటం చేయడం కూడా ప్రేక్షకులను కదిలించింది. ఇతపోతే, చివరగా తెలుగు ప్రజలకు బాగా సుపరిచితమైన 'మల్లెపూల పల్లకి' పాటను ఈ సినిమాలో చూపించడం ప్లస్ పాయింట్. అభిమానులు ఆ పాటకు థియేటర్లలో భజనలు చేశారు. 'యాలాలో.. యాలాలో', 'కార్తీకమాసం' పాటలూ ఆకట్టుకున్నాయి.

# తమన్నాకి ఆ హీరో ప్రపోజ్ చేసాడా?

మిల్కీబ్యూటీ తమన్నా భాటియా ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. ప్రధానంగా తన ఫోకస్‌ను హిందీ చిత్ర పరిశ్రమపైనే పెట్టారు. ఐటెం సాంగ్స్‌తో పాటు హీరోయిన్‌గానూ ఆమెకు అవకాశాలు క్యూకడుతున్నాయి. విజయ్ వర్మతో బ్రేకప్ తర్వాత కెరీర్, వ్యాపారాలపై సరికొత్త ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇదిలాఉండగా ఓ స్టార్ హీరో వేదిక మీదే తమన్నాకు ప్రపోజ్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. లస్ట్ స్టోరీస్ 2 సమయంలో తన సహనటుడు విజయ్ వర్మతో తమన్నాకి ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఇద్దరూ కొన్నాళ్లు సీక్రెట్‌గా డేటింగ్ చేశారు. సినిమా ఫంక్షన్లు, ఈవెంట్స్, విహారయాత్రలతో తమన్నా - విజయ్ హల్‌చల్ చేశారు. కానీ ఎక్కడా కూడా తమ బంధాన్ని బయటపెట్టలేదు. ఆ తర్వాత నెమ్మదిగా ఇద్దరూ ఓపెన్ అయ్యారు. రేపో మాపో పెళ్లి అనుకుంటుండగా తమన్నా - విజయ్ వర్మలు అనూహ్యంగా విడిపోయారు. వీరి మధ్య బ్రేకప్‌కు దారి తీసిన కారణాలు ఏంటన్నది మాత్రం తెలియరాలేదు. కెరీర్‌లో నిలదొక్కుకోవాలని విజయ్ వర్మ.. పెళ్లి చేసుకుని జీవితంలో స్థిరపడాలని తమన్నా నిర్ణయించుకోవడమే ఇందుకు ప్రధాన కారణంగా బాలీవుడ్ మీడియా కోడై కూసింది. బ్రేకప్ తర్వాత తమన్నా- విజయ్‌లు వారి జీవితాల్లో బిజీ అయ్యారు. సినిమాలు, షూటింగ్స్, బిజినెస్ ఇతర వ్యవహారాల్లో తలమునకలయ్యారు. ఈ బాధ నుంచి బయటకు రావడానికి సినిమాలను పెంచారు తమన్నా. అలాగే ఇప్పటి వరకు గ్లామరస్ రోల్స్ చేసిన నో కిస్ రూల్‌ను పక్కాగా ఫాలో అయిన ఈ ముద్దుగుమ్మ.. ఈ నిబంధనను కూడా పక్కనపెట్టారు. ఇంటిమేట్ సీన్స్, బెడ్ సీన్స్‌లో నటించేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నట్లుగా సంకేతాలు ఇచ్చారు. దీనికి తగినట్లుగానే రాగిణి ఎంఎంస్ 3 వంటి బోల్డ్ సినిమాలో నటించేందుకు అగ్రిమెంట్ మీద సంతకం చేసింది. ప్రస్తుతం తమిళంలో పురుషన్, హిందీలో వీవాన్ ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్, వీ శాంతారామ్ బయోపిక్, రోహిత్ శెట్టి, జగన్ శక్తిలు తెరకెక్కించనున్న సినిమాలలో తమన్నా నటిస్తున్నారు. ఇవి కాకుండా మరిన్ని ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయి. అన్నింటిలోకి సిద్ధార్థ్ మల్హోత్రా సరసన నటిస్తోన్న వీవాన్ ఫోర్స్ ది ఫారెస్ట్ ముందు రిలీజయ్యే అవకాశం ఉంది. తాజాగా కృష్ణాష్టమిని పురస్కరించుకుని ఈ సినిమాలోని సమఝోనా అనే పాటను విడుదల చేశారు. ఈ సాంగ్ లాంచ్ కార్యక్రమం శుక్రవారం ముంబైలో జరిగింది. ఈ సందర్భంగా సిద్ధార్థ్- తమన్నాల కెమిస్ట్రీ అదిరిపోయింది. సమజోనా పాటను పాడుతూ.. మోకాళ్లపై కూర్చొని తమన్నాకు ప్రపోజ్ చేస్తున్నట్లుగా సిద్ధార్థ్ ఉండగా.. మిల్కీబ్యూటీ చిరునవ్వులు చిందిస్తూ సిగ్గుపడింది. అలాగే షూటింగ్ సమయంలో జరిగిన కొన్ని సంఘటనలను సిద్ధార్థ్ పంచుకున్నారు.

# ఓటీటీలోకి కాంట్రవర్సీ మూవీ

ఇటీవల కొన్ని సినిమాలు విడుదలకు ముందే వివాదాల్లో చిక్కుకుంటున్నాయి. సినిమాల్లోని కొన్ని సన్నివేశాలు లేదా సంభాషణల విషయంలో కొన్ని సంస్థలు ఈ చిత్రాలను వ్యతిరేకించడంతో అవి థియేటర్లలో విడుదల కావడం లేదు. అలాగే బోల్డ్ కంటెంట్ కారణంగా కూడా కొన్ని సినిమాలు విడుదల కాలేదు. అయితే, ఈ చిత్రాలు ప్రస్తుతం ఓటీటీలో అందుబాటులో ఉన్నాయి. ప్రేక్షకులు కూడా ఈ చిత్రాలను ఓటీటీలో చూసేందుకు తెగ ఆసక్తి చూపిస్తున్నారు. అలా థియేటర్లలో నిషేధానికి గురై ఓటీటీలో సంచలనం సృష్టించిన సినిమా 'అన్‌ఫ్రీడమ్'. బాలీవుడ్ దర్శకుడు రాజ్ అమిత్ కుమార్ తెరకెక్కించిన ఈ సినిమాలో ఉగ్రవాదం, మత ఛాందసవాదం, స్వలింగ సంపర్కం, ప్రేమ, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి సున్నితమైన అంశాలు ఉన్నాయి. దీంతో 2015లో ఈ చిత్రానికి భారతదేశంలో థియేటర్లలో విడుదలకు ఆమోదం లభించలేదు. 'అన్‌ఫ్రీడమ్' సినిమా కథ వివిధ పాత్రల జీవితాల చుట్టూ తిరుగుతుంది.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434